

ఘనంగా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయుక్త స్నాతకోత్సవాలు శుక్రవారం నోవాటెల్ హోటల్‌లో నిర్వహించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, వర్సిటీ చాన్సలర్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్.నరసింహ మాట్లాడుతూ న్యాయవాద పట్టాలతో బయటకు వస్తున్న విద్యార్థులు న్యాయస్థానాల ద్వారా సమాజానికి ఉపయోగపడాలన్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ సందర్భంగా 8, 9, 10, 11, 12వ బ్యాచ్‌లకు చెందిన 555 మంది విద్యార్థులకు పట్టాలు, 154 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేశారు.

- వివరాలు మెయిన్, 8వ పేజీలో..



జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయుక్త స్నాతకోత్సవంలో పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్.నరసింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, యూనివర్సిటీ చాన్సలర్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు

సిటీలో సీఎం



సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ

విశాఖ విద్యార్థికి మూడు బంగారు పతకాలు



దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో నగరంలోని సీతమ్మధారకు చెందిన చెరువు భార్గవ శర్మ మూడు బంగారు పతకాలను అందుకున్నారు. భార్గవశర్మ నగరానికి చెందిన చెరువు రామకోటయ్య రెండో కుమారుడు. న్యాయ శాస్త్రంలో ఐదేళ్ల డిగ్రీని 2021లో పూర్తి చేసిన భార్గవశర్మ ప్రస్తుతం హైకోర్టులో న్యాయవాదిగా చేస్తున్నారు. మూడు సబ్జెక్టుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భార్గవ శర్మ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహం చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్‌ను అందుకున్నారు.

విరాళాల పుస్తకం అదృశ్యం!

కనకమహాలక్ష్మి ఆలయంలో అంతా అస్తవ్యస్తం

- సుమారు వంద రశీదులు కలిగిన బుక్ కనిపించని వైనం
- ఎవరు ఏమిచ్చారో తెలియని పరిస్థితి
- స్టోర్ రూమ్‌లో లెక్కల్లో చూపని వెండి వస్తువులు
- 2017 నుంచి జరగని ఆభరణాల మూల్యాంకనం
- ఇటీవల విచారణలో బహిర్గతం
- దేవదాయ కమిషనర్‌కు నివేదిక



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి దేవస్థానంలో వ్యవహారాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దాతలు ఇచ్చిన విరాళాలకు సంబంధించి రశీదులు ఇచ్చే పుస్తకం ఒకటి అదృశ్యమైపోయింది. అలాగే మూడేళ్లకొకసారి జరగాల్సిన ఆభరణాల మూల్యాంకనం 2017 నుంచి జరగలేదు. ఓ అధికారి ఇటీవల తనిఖీకి వస్తే స్టోర్ రూమ్‌లో లెక్క చూపని ఎనిమిది వెండి ఆభరణాలు లభించాయి. వాటిని ఎవరు ఎక్కడకు తరలించాలనుకున్నారో తెలియదు. ఇలాంటివి చాలా జరుగుతున్నాయి.


కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి తమకు వెండి, మకర తోరణం తయారీ ఖర్చులు రావాలని, వాటిని ఇప్పించాలని నగరంలో ప్రముఖ జ్యువెలరీ సంస్థ కొద్దికాలం కిందట ఆలయ ఈఓతో పాటు దేవదాయ శాఖ కమిషనర్‌కు లేఖ రాసింది. ఈ అంశాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకురావడంతో విజయవాడ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ స్థాయి కలిగిన అధికారి పల్లంరాజును మూల్యాంకనం (అప్రైజ్‌మెంట్) కోసం ఇక్కడకు పంపించారు. ఆయన గత నెల ఆలయానికి వచ్చి ఆభరణాలు, ఇతర వివరాలన్నీ లెక్కించారు. ఈ సందర్భంగా పలు అంశాలు వెలుగు చూశాయి.

ఆలయంలో బంగారు, వెండి ఆభరణాలను ప్రతి మూడేళ్లకు ఓసారి తనిఖీ (మూల్యాంకనం) చేయించి రికార్డుల్లో నమోదు చేయించాలి. అదేవిధంగా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మారినప్పుడల్లా ఆ లెక్కలు కొత్త ఈఓకు అప్పగించాలి. ఇవేవీ సవ్యంగా జరగడం లేదు. 2017 నుంచి ఇప్పటివరకూ ఆభరణాల మూల్యాంకనం చేయలేదు. దాంతో అప్పటి నుంచి ఆలయ ఈఓలుగా పనిచేసిన వారందరినీ ఆయన విశాఖపట్నం రప్పించారు. జ్యోతి మాధవి, కాళింగరి శాంతి, కె.శిరీష, కె.రమేశ్ నాయుడు, పి.శ్రీనివాసరెడ్డిలతో పాటు ప్రస్తుత ఈఓ శోభరాణిని కూడా ఒక దగ్గర కూర్చోబెట్టి లెక్కలు వేశారు. గోల్డ్ బాండ్ స్కీమ్‌కు ఇచ్చిన బంగారు ఆభరణాలు, చర్లపల్లి మింట్‌కు పంపించిన వెండి వస్తువులు, బ్యాంకు లాకర్లలో ఉన్న వస్తువుల లెక్కలన్నీ సరిపోయాయి. అయితే స్టోర్ రూమ్‌లో ఉన్న ఎనిమిది వెండి ఆభరణాల వివరాలు ఎక్కడా కనిపించలేదు. వాటిని ఎవరు ఇచ్చారు?, బరువు ఎంత?...అనేది రాయలేదు. అంటే దాతల నుంచి వస్తువులు తీసుకొని రశీదులు

... మిగతా 6వ పేజీలో

గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా విశాఖ

- త్వరలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- సీఎం నారా చంద్రబాబునాయుడు



విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నగరంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో 'ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్' శుక్రవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ మీడియేషన్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పెడుతున్నదన్నారు. అదే సమయంలో వివిధ ప్రాంతాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రియల్ టైమ్ డేటా టెక్నాలజీని ఉపయోగించుకొని ఒక్క వాట్సాప్ ద్వారానే 700 సేవలు అందిస్తున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ



నగరంలో మిలాద్-ఉన్-నబీ వేడుకను ముస్లింలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాత జైల్‌రోడ్డు నుంచి జగదాంబ జంక్షన్ మీదుగా వన్‌టౌన్ కోటవీధిలోని హజ్రత్ ఇషాక్ మదీనా ఔలియా రహితుల్లాలై దర్గా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన

ఓపెన్ పాలసీల ద్వారా మరింత అభివృద్ధి చెందనున్న పర్యాటక రంగం

విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్

- విశాఖ కేంద్రంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం: పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

బీచ్‌లో ప్రారంభించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. వీఎంఆర్‌డీఏ పార్కు వెనుక ఖాళీ స్థలంలో వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్‌ను పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఫుడ్ ఫెస్టివల్ పెడితే ఆదరణ లభిస్తుందా?..అని అధికారులు ముందు తటపటాయించారని, తానే ధైర్యం చెప్పి విజయవంతం అవుతుందని భుజం తట్టానన్నారు. అయితే అంతకు మించి ప్రజలు రావడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని మౌలిక వసతులు కల్పించాలని, ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. పర్యాటక రంగం ఓపెన్ పాలసీల ద్వారా అభివృద్ధి చెందుతుందన్నారు. పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ, విశాఖపట్నం అంటేనే పర్యాటకం అని, అందుకే సీఎం చంద్రబాబు ఈ నగరానికి అంత ప్రాముఖ్యం ఇస్తారన్నారు. విశాఖలో కొత్త హోటళ్లు, రిసార్ట్స్ వస్తాయన్నారు. విశాఖ కేంద్రంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. త్వరలోనే భాగస్వామ్య సదస్సు, విశాఖ ఉత్సవ్, అరకు ఉత్సవ్‌లు ఉంటాయన్నారు.





ప్రతి నెలా ఒక ఈవెంట్

- కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ఇకపై విశాఖపట్నంలో ప్రతి నెలా ఒక ఈవెంట్ నిర్వహిస్తామని, జనవరిలో వైజాగ్, భీమిలి ఉత్సవ్‌లు ఉంటాయని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఫిబ్రవరిలో ఐఎఫ్‌ఆర్ జరుగుతుందని, సిటీ పరేడ్ ఉంటాయన్నారు. డబుల్ డెక్కర్

... మిగతా 6వ పేజీలో



సీఎం చంద్రబాబుతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సందీప్ మాథుర్ తదితరులు.

సీఎంను కలిసిన దక్షిణ కోస్తా రైల్వే జీఎం

- ప్రాజెక్టుల గురించి వివరించిన ఉన్నతాధికారి

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ శుక్రవారం విజయవాడలో కలిసి జోన్‌లో జరుగుతున్న ప్రాజెక్టు పనులగురించి వివరించారు. ఆయనతో పాటు మరికొంతమంది రైల్వే అధికారులు కూడా వెళ్లి కొత్త జోన్ పనులు ఎక్కడి వరకూ వచ్చాయనేది తెలిపారు. విజయవాడ డీఆర్ఎం మోహిత్ సొనాకియా కూడా సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

నేడు డీఆర్‌సీ

- ఇన్‌చార్జి మంత్రి ముందస్తు సమావేశం
- ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు హాజరు
- గత సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశం
- టిడ్కో ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక, ఆక్రమణల క్రమబద్ధీకరణపై చర్చ

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమీక్షా సమావేశం (డీఆర్‌సీ) శనివారం ఉదయం పది గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన జరగనున్నది. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏలతో పాటు రెవెన్యూ, హౌసింగ్, ఆరోగ్య, పౌరసరఫరాలు, పాఠశాల విద్య, పంచాయతీరాజ్, తదితర శాఖలకు సంబంధించిన అంశాలతో అజెండా రూపొందించారు. ఈ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి సర్క్యూట్‌హౌస్‌లో ఇన్‌చార్జి మంత్రి సమావేశం ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, పి.విష్ణుకుమార్ రాజు, సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మేయర్ పీలా శ్రీనివాస్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్టు వైస్‌చైర్మన్ సీతంరాజు సుధాకర్, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, పోలీస్, జీవీఎంసీ కమిషనర్లు డాక్టరు శంఖ బ్రాత్‌బాగ్చి, కేతన్‌గార్గ్ హాజరయ్యారు. గత డీఆర్‌సీలో చర్చించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలను విధిగా సభ్యుల ముందుంచాలని అధికారులకు ఆదేశించారు. ఆయా అంశాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?, ఒకవేళ తీసుకోకపోతే అందుకు గల కారణాలు ఏమిటో

... మిగతా 6వ పేజీలో

రేపు మధ్యాహ్నం వరకే అప్పన్న దర్శనాలు

సింహాచలం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా ఈ నెల ఏడో తేదీన సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనం ఉదయం 6.30 నుంచి 11.30 గంటల వరకూ మాత్రమే లభిస్తుందని అధికారులు ప్రకటించారు. మరుసటిరోజు...8న గ్రహణానంతర సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి తిరిగి భక్తులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. 7, 8 తేదీల్లో వేకువజామున సుప్రభాతసేవ, ఉభయ సంధ్యల ఆరాధనాది ఆర్జిత సేవలన్నింటినీ రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా 7న మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే నిత్యాన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

ఆంధ్రజ్యోతి
REQUIRES
The following persons for their Works Department to work any of our Publishing Centres in A.P.
Scanning Operator (Systems) Men only
Candidates should have any degree with a minimum experience of Adobe Photoshop (Scanning and Photo correction) for news paper industry.
Freshers will be considered trainee
Interested candidates may attend Walk-in-interview on **8th Sep** between **10** a.m. to **1** p.m. at the following address:
ANDHRA JYOTHI
Andhra Jyothi Buildings, Opp. Port Hospital, N.H.5 Akkayyapalem, VISAKHAPATNAM.

ఘనంగా గురు పూజోత్సవం



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు. - వార్త 8వ పేజీలో



నేడు అనంత పద్మనాభుని జయంత్యుత్సవం

పద్మనాభం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :పద్మనాభంలోని అనంత పద్మనాభుని జయంత్యుత్సవం శనివారం జరగనుంది. ఈమేరకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే మెట్ల మార్గంలో తుప్పలు, డొంకలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఘాట్ రోడ్డు ఉన్నప్పటికీ భక్తులు మెట్ల మార్గం ద్వారా గిరికి చేరుకుంటారు. ఉత్సవం రోజున ఉదయం ఉభయ దేవేరులతో కూడిన అనంతుని ఉత్సవ విగ్రహాలను మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ గిరిపైకి తోడ్కొని వెళతారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై విగ్రహాలను నిలుపుతారు. అనంతరం మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకిస్తారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పిస్తారు. ఉత్సవంలో భాగంగా కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ ఆవరణలో అనంత పద్మనాభుని సామూహిక వ్రతాలు కూడా చేపట్టనున్నారు.

వెంకన్న సన్నిధిలో సుదర్శన హవనం

సింహాచలం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సింహగిరి కొండ దిగువన పద్మావతి, అలిమేల్‌మంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హవనం శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆవిర్భావ నక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకుని నెలకొకసారి లోక కల్యాణార్థం సుదర్శన హవనం చేయడం ఆనవాయితీ. ఈమేరకు సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు ముగిసిన తరువాత యజ్ఞమూర్తిగా సుదర్శన పెరుమాళ్‌ను ప్రత్యేక వేదికపై ఉంచి, ఆగమశాస్త్ర ప్రకారం మండపారాధన, బింబారాధన, కలశారాధన చేశారు. ముందుగా సిద్ధం చేసిన హోమ కుండంలో అగ్నిప్రతిష్ఠాపన జరిపారు. తరువాత పంచసూక్తాలతో, సుదర్శన మూల, మూర్తి మంత్రాలతో హవనం నిర్వహించారు. మహా పూర్ణాహుతి జరిపి పూర్ణ కలశంతో ఆలయ ప్రదక్షిణ చేసి అంతరాలయంలో కలశాన్ని ఉంచారు. అనంతరం అందులోని జలాలతో భక్తులను ప్రోక్షణ జరిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం

పద్మనాభం, రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పలు ఉద్యోగాలకు ఎంపికైన యువతను శుక్రవారం సన్మానించారు. డీఎస్సీకి ఎంపికైన షేక్ ఆశా, బోని జోషాఫ్, కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన కొమ్ము రవితేజ్, ఆర్మీకు ఎంపికైన సుంకర తిరుమలేశ్‌తో పాటు భరతనాట్యంలో రాష్ట్రస్థాయి విజేత చపాక శిరీషను మండల ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, 29వ వార్డు బూత్ కన్వీనర్ చలపాక ఆచారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాళ్ల నగేశ్‌కుమార్, పద్మనాభం పీఏసీఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు (అన్నమయ్య), టీడీపీ నాయకులు ఎస్. పైడినాయుడు. ఎం. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ప్రతాప్‌రుద్ర, విజన్ డెవలపర్స్ అధినేత సురేష్‌బాబు

ఎండాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ టీటీడీ సర్కిల్ ప్రాంతంలో విశాఖ రియల్ ఎస్టేట్ మెంబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూర్పు ఎమ్మెల్యే తనయుడు ప్రతాప్‌రుద్ర, విజన్ డెవలపర్స్ అధినేత మద్దినేని సురేష్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనను వారు ప్రారంభించారు. సుమారు ఏడు వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. శనివారం సాయంత్రం గణేశ్ నిమజ్జనం ఉంటుందని, లడ్డూ వేలం వేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు సందర్శన



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ఆనందపురం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : తర్లువాడ పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను నాలుగు రాష్ట్రాల అధికారులు శుక్రవారం సందర్శించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌కు చెందిన వ్యవసాయాధికారులు నార్త్ కోస్టల్ జిల్లా అధికారి హేమసుందర్‌తో కలిసి గ్రామంలోని శ్రీనివాస చక్రవర్తి పొలంలో ఏటీఎం మోడల్‌లో సాగు చేస్తున్న పంటల విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి సారవంతం కావడంతో పాటు ఏడాది పొడవునా ఆదాయం పొందుతున్నట్టు రైతులు వివరించారు.



సంతపేట జీవీఎంసీ పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులు



సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డైట్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, ఛాత్రోపాధ్యాయులు

గురువుల చేతిలోనే విద్యార్థుల భవిత

- ఉపాధ్యాయ దినోత్సవంలో వక్తలు
- విద్యా సంస్థల్లో ఘనంగా వేడుకలు

భీమునిపట్నం,సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని విద్యా సంస్థల్లోనూ ఉపాధ్యాయుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సత్కరించి, వారు చేసిన సేవలను కొనియాడారు. భీమిలిలోని డైట్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యం, జీవన విలువలు, సృజనాత్మకత పెంపొందించడంలో గురువుల పాత్ర కీలకమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగమని భావించకూడదని, అది ఒక పుణ్య కార్యమని గుర్తుంచుకోవాలన్నారు.అనంతరం మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు,గురువులను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు. గొల్లలపాలెం కేజీవీబీలో విద్యా కమిటీ ఛైర్మన్ చందవరపు కుమార్ ప్రిన్సిపాల్, టీచర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ది సన్ స్కూల్‌లో డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్, ప్రెసిడెంట్ లక్ష్మీలావణ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,తర్ఫీదు నిచ్చిన ఉపాధ్యాయులకు మొత్తం రూ. 5,06,500 నగదు బహుమతులు అందజేసారు. గుప్తావీధి సాయి సదనంలో భీమిలి పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ప్రముఖ న్యాయవాది కోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి. భీమారావు, ఆనందరావు 20 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, న్యాయవాది ఎంవీ పార్వతీశం, రిటైర్డ్ ఉపాధ్యాయులు అరుణ, సుజాత పాల్గొన్నారు.

తాటితూరులో...



తాటితూరులో ఉపాధ్యాయులకు సన్మానం

భీమునిపట్నం (రూరల్) : తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. హెచ్‌ఎం డి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బి. సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది మందికి పురస్కారాలు

భీమిలి మండలంలో ఎనిమిది మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు లభించాయి. చిప్పాడ ఉన్నత పాఠశాల నుంచి విజయకుమార్, లక్ష్మీపురం నుంచి బి. అప్పలరాజు, భీమిలి ఉన్నత పాఠశాల నుంచి ఈశ్వరరావు, చిట్టివలస నుంచి జగన్నాథం, ఉప్పాడ నుంచి కె.శ్రీనివాసరావు, విల్సన్‌పేట ప్రాథమిక పాఠశాల నుంచి సి. సంతోష్ కుమార్, తాళ్లవలస హైస్కూల్ నుంచి జె. బాలరాజు, భీమిలి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. రామలక్ష్మి ఈ అవార్డులు అందుకున్నారు.

కంచాలు పంపిణీ

తగరపువలస : చిట్టివలస సంతపేట జీవీఎంసీ అంబేడ్కర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు.అనంతరం ఉపాధ్యాయులతో విద్యార్థులు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు కె.బలరాం విద్యార్థులకు 250 స్టీలు కంచాలు పంపిణీ చేశారు. అలాగే సాహితీ విద్యా సంస్థ అధినేత రెడ్డిపల్లి రమేశ్ కుమార్ పాఠశాలకు నాలుగు వాటర్ క్యాన్లు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం అందజేశారు.

సాగర్‌నగర్ : గీతంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.బోధన, బోధనేతర సిబ్బంది వర్సిటీలోని నాలెడ్జి రీసోర్సు సెంటర్‌లో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. వీసీ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, ప్రో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, తదితరులు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏఎస్‌వీ జయశ్రీనును ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతోనూ, బోధనేతర సిబ్బంది పి. గురుమూర్తి, వి.గురమ్మను సన్మానించారు. కార్యక్రమంలో గీతం విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు ఎం. గంగాధరరావు, జీమ్‌సర్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి. గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, గీతం లైబ్రేరియన్ శివప్రసాద్ పాల్గొన్నారు.



రేవిడిలో జరిగిన వేడుకల్లో మొక్కల పంపిణీ

కొమ్మాదిలో..

కొమ్మాది : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రిటైర్డు హెచ్‌ఎం ఎం. రాజబాబు దంపతులను మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజబాబు విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతిసూర్యప్రకాశ్, గౌరవాధ్యక్షుడు నాయుడు పాల్గొన్నారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో..

భీమునిపట్నం (రూరల్) : ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థేనని సెంచూరియన్ యూనివర్సిటీ ఉప కులపతి డా. జీఎస్ఎన్ రాజు అన్నారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. గురువు విద్యార్థులకు ఒక కేంద్రంగా ఉండాలన్నారు. కళాశాల ఛైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డైరెక్టర్ చంద్రశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణ నాగశ్రీ, బి. జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో...

పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రేవిడిలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 200 మొక్కలు పంపిణీ చేశారు. తొలుత పలువురు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కాగా రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జి. ఎర్రయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం పొందారు. ఆయన్ను మిగతా ఉపాధ్యాయులు అభినందించారు.

సింహగిరిపై వైభవంగా పవిత్రోత్సవాలు



పూర్ణాహుతి చేస్తున్న అర్చకులు

సింహాచలం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి పూర్ణాహుతి నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై ఆశీనులు చేశారు. వైదికులు ఇప్పటివరకు పారాయణలు చేసిన చతుర్వేదాలు, ఇతిహాసాలు, విష్ణు పురాణం, క్షేత్ర మహా త్మ్యం, కృష్ణమయ్య సంకీర్తనలను విన్నపాలు జరిపారు. రాత్రి భక్తులకు దర్శనాలు నిలిపివేసిన తరువాత ప్రత్యేక హవనం చేశారు. శాస్త్ర విధానంలో పూర్ణాహుతి ద్రవ్యాలను భక్తులతో స్పృశింపజేసిన తరువాత వాటిని హోమ కుం డంలో వేయడంతో 4 రోజుల పాటు జరిపిన ప్రత్యేక హోమాలకు ముగింపు పలికారు. అలాగే నాలుగు రోజులుగా పూజలు జరిపిన ప్రధాన కలశాన్ని పురోహితులు కరి సీతారామాచార్యులు శిరస్సున దాల్చి అంతరాలయం లో స్వామి సన్నిధిలో ఉంచి పూజలు చేశారు. అందులోని పవిత్ర జలాలతో భక్తులను, ఆలయ సిబ్బంది, అధికారులను ప్రోక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు డా.టిపి రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, దేవస్థానం ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

68 మందికి నేత్ర వైద్య పరీక్షలు

తగరపువలస, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ రెండవ వార్డు జీరుపేటలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మధురవాడ నియోవిజన్ ఆస్పత్రి వైద్యులు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు 68 మందికి పరీక్షలు జరిపి 15 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు.

రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా దుర్గాప్రసాద్

తగరపువలస, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :తగరపువలసకు చెందిన ఐనాడ దుర్గాప్రసాద్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.గతంలో ఆయన ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడిగా కొంతకాలం పనిచేశారు. పేరడీ రచయితగా, సామాజిక గేయ రచయితగా పేరొందిన దుర్గాప్రసాద్‌కు పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

గొల్లవీధిలో లడ్డూ వేలం

భీమునిపట్నం,సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గొల్లవీధి, బోయవీధిలో శుక్రవారం వినాయక లడ్డూ ప్రసాదాలను వేర్వేరుగా వేలం వేశారు. రెండింటిని పట్టణ టీడీపీ నేత కొక్కిరి అప్పన్న కైవసం చేసుకున్నారు. బోయవీధి లడ్డూ ప్రసాదాన్ని రూ. 11,500లకు, గొల్లవీధి లడ్డూ ప్రసాదాన్ని రూ. 9,800లకు వేలంలో పాడారు.

అష్టలక్ష్మీ దేవాలయం మూసివేత రేపు

కొమ్మాది, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చంద్ర గ్రహణం కారణంగా అష్టలక్ష్మీ దేవాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్టు ప్రధాన అర్చకుడు శ్రీధరస్వామి తెలిపారు. ఉదయం లక్ష్మీనారాయణులకు అభిషేకం జరిపిన అనంతరం ఆలయాన్ని మూసివేసి సోమవారం ఉదయం తెరుస్తామన్నారు.

బస్సులు ఆపాలని ప్రయాణికుల నిరసన



నిరసన తెలుపుతున్న ప్రయాణికులు

పద్మనాభం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని తునివలస పంచాయతీ నరసాపురం జంక్షన్‌లో ఆర్‌టీసీ బస్సులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రయాణికులు శుక్రవారం నిరసన చేపట్టారు. కూటమి ప్రభుత్వం గత నెల 15వ తేదీ నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అప్పటి నుంచి విజయనగరం నుంచి సింహాచలం, సింహాచలం నుంచి విజయనగరం మధ్య తిరుగుతున్న బస్సులను నరసాపురం జంక్షన్‌లో ఆపడం లేదు. ఈ విషయమై స్థానికులు ఆర్‌టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఎవరూ పట్టించుకోలేదు. ఈమేరకు ప్రయాణికులు నిరసన చేపట్టారు. బస్సులను అడ్డగించి, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.మూడు గంటల పాటు బస్సుల రాకపోకలను నిలిపివేశారు విషయం విజయనగరం ఆర్‌టీసీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఇకపై జంక్షన్‌లో బస్సుల నిలుపుదలకు హామీ ఇచ్చారు. దీంతో ప్రయాణికులు నిరసన విరమించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మధురవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ వుడాకాలనీ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ బి. సింహాచలంనాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పోర్టు కాలనీ, ఎన్‌జీఓ కాలనీ, సుద్దగెడ్డ ప్రాంతం, వాంబేకాలనీ, శ్రీనివాసనగర్, చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గానగర్-1, దుర్గానగర్-2, కృష్ణానగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

ఆనందపురంలో...

ఆనందపురం : మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతు దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈ అప్పలనాయుడు తెలిపారు. శిర్లపాలెం, బోని, ముకుందపురం, పేకేరు, వైఎస్‌ఆర్ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కొమ్మాదిలో...

కొమ్మాది : కొమ్మాది విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎన్టీఆర్ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. కె2 కాలనీ, కె1 కాలనీ, కె3 కాలనీ, నవోదయ విద్యాలయం, డీఆర్‌కే టౌన్‌షిప్, అన్నంరాజునగర్, సాయిచంద్ర లేఅవుట్, గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల, అష్టలక్ష్మీ దేవాలయం ప్రాంతాలకు విద్యుత్ ఉండదని ఏఈ నరేశ్ తెలిపారు.

సింహాచలంలో...

సింహాచలం : ధారపాలెం 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల కారణగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ సింహాచలంనాయుడు తెలిపారు. కుమ్మరివీధి, పాతఅడివివరం జంక్షన్, ధారపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి, సహకరించాలని ఆయన కోరారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త 15వ శతాబ్ది జయంతి వేడుక (ఈద్ ఎ మిలాద్-ఉన్ నబి)ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. సీరత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం డాబాగార్డెన్స్ పాత జైల్‌రోడ్డులో శాంతి ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లిం సోదరులు ఇక్కడకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతపట్టుకుని చిన్నారులు, తెల్లటి గుర్రాలు, ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా కనిపించాయి. ముస్లింలు ప్రవక్త సూక్తులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు మునీర్‌ఖాన్ బాబా మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు ప్రవక్త అప్పట్లోనే పరిష్కారం చూపారని, ఆయన బోధనలు ప్రపంచ ప్రజలకు అనుసరణీయమన్నారు. ప్రధాన కార్యదర్శి జిలానీ, కోశాధికారి అసిఫ్, బర్కత్ అలీ, అలీసింకా, షబ్బీర్, రఫీ తదితరులు ప్రసంగించారు. పాత జైల్‌రోడ్డు నుంచి జగదాంబ జంక్షన్ మీదుగా వన్‌టౌన్ కోటవీధిలోని హజ్రత్ ఇషాక్ మదీనా ఔలియా రహితుల్లాలై దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్గా వద్ద ముస్లిం మత గురువులు ఫాతిహా నిర్వహించారు. నిర్వాహకులు తబరుక్ పంపిణీ చేశారు.



రెడ్డిపల్లిలో యూరియా కోసం రైతుల పడిగాపులు

యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు

పద్మనాభం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రైవేటు ఎరువుల దుకాణం యజమానులు కృత్రిమ కొరత సృష్టించి, ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయించడంతో యూరియా కొరత నెలకొంది. దీంతో గతంలో రెడ్డిపల్లి ఎరువుల దుకాణం వద్ద రైతులు గొడవకు దిగారు. స్థానిక రైతులకు యూరియా ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎరువుల డీలరుకు ఎన్నిసార్లు షోకాజ్ నోటీసులు ఇచ్చినా, విజిలెన్స్ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినా... తన స్వభావాన్ని మార్చుకోకుండా ఎరువులను ఇతర ప్రాంతాల వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. గిడ్డంగుల్లో సరకు నిల్వ చేసి నో స్టాక్ చూపించి రాజకీయ నాయకులు సిఫారసు చేసిన వారికి, ఈ మండలం కాని వారికి ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. కింది నుంచి పైస్థాయి అధికారుల వరకు మేనేజ్ చేసుకొని దర్జాగా బ్లాక్ చేసి అమ్ముకుంటున్నారని చెబుతున్నారు. ఎరువుల కొరతపై మండల వ్యవసాయాధికారిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ఇప్పటికే రైతు సేవా కేంద్రాల ద్వారా 380 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల ద్వారా 350 టన్నులు అందుబాటులో ఉంచామన్నారు. ఎకరాకి యూరియా 1 నుంచి 1.5 బస్తా వినియోగిస్తే సరిపోతుందని, కానీ రైతులు మూడు బస్తాల వరకు వేస్తున్నారన్నారు. ఈ కారణంగా కూడా కొంత ఇబ్బందులు ఉన్నట్టు తెలిపారు.

పద్మనాభం-రెడ్డిపల్లి రోడ్డులో గోతులు పూడ్చివేత

పద్మనాభం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గుంతలమయంగా ఉన్న పద్మనాభం - రెడ్డిపల్లి రోడ్డులో తహసీల్దారు చొరవ వల్ల అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్డులో శేరిఖండం వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు.ఈనేపథ్యంలో తహసీల్దారు ఆనందరావు ఆదేశాల మేరకు వీఆర్వో వీర్రాజు రెడ్డిపల్లి నుంచి శేరిఖండం వరకు ఉన్న రోడ్డులో గోతులను పూడ్చారు. దీంతో వాహనదారులకు కొంతవరకు ఇబ్బందులు తప్పాయి.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రైల్లో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పట్టుకుని అతని నుంచి రూ.49 వేల విలువ చేసే 9.8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు నిర్వహిస్తుండగా బిహార్‌కు చెందిన సోనుకుమార్ సింగ్ (25) గంజాయి రవాణా చేస్తూ దొరికిపోయాడు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు.

8న ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటీస్ మేళా

కంచరపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు ఈనెల 8న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పాత ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈమేళాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే, హిందుస్థాన్ షిప్‌యార్డు, ఆల్ ఇండియా రేడియో, మేథా సర్వో డ్రైవ్స్, జయభారతి ఆటో మొబైల్స్ తదితర సంస్థలు పాల్గొని యువతకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తాయన్నారు. ఐటీఐ కోర్సులు పూర్తిచేసి అప్రెంటీస్ పూర్తిచేయని అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చునన్నారు.

విరాళాల పుస్తకం అదృశ్యం!

... 5వ పేజీ తరువాయి

ఇవ్వని సంప్రదాయం ఇంకా ఇప్పటికీ కొనసాగుతున్నదని స్పష్టమైంది. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన వెండి మకర తోరణం వివరాలు ఏ రికార్డులోను కనిపించలేదు. దాని బరువు సుమారు 53 కిలోలు ఉంటుందని అంచనా వేశారు. జ్యోతి మాధవి ఈఓగా ఉన్న సమయంలో దాతలు ఇచ్చినట్టు అర్చకులు తెలిపారు. దాని విలువ రూ.42 లక్షలుగా అంచనా వేశారు. ఇదే విషయమై పాత ఈఓ జ్యోతి మాధవిని వివరణ కోరితే..ఆమె 2021 నవంబరులో ప్రముఖ జ్యువెలరీ సంస్థ 32 కిలోల మకరణ తోరణం ఇచ్చినట్టు రాతపూర్వకంగా ఇచ్చినట్టు తెలిసింది. అయితే అంతకంటే ఎక్కువ బరువు ఉండడం గమనార్హం. ఇదిలావుండగా, అధికారి తనిఖీలో రశీదు పుస్తకం 201 నుంచి 300 వరకు సీరియల్ నంబర్లు కలిగింది కనిపించకుండా పోయింది. దాని గురించి ప్రశ్నిస్తే..ఈఓతో సహా ఉద్యోగులంతా అక్కడ..ఇక్కడా వెదికి చేతులెత్తేశారు. అంటే వంద మంది దాతలు ఇచ్చిన విరాళాల లెక్కలు కనిపించకుండా పోయాయి. అవి ఆభరణాలా?, నగదు విరాళాలా?...అనేది తెలియదు. ఈ నివేదికను ఆ అధికారి కమిషనర్ కార్యాలయానికి అందజేసినట్టు తెలిసింది. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో, ఏ విచారణకు ఆదేశిస్తారో వేచిచూడాలి. దేవదాయ శాఖలో అవినీతి శిఖర స్థాయికి చేరితే తప్ప చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. ఇప్పుడు ఏమి చేస్తారో మరి.

నేడు డీఆర్‌సీ

... 5వ పేజీ తరువాయి


తెలియజేయాలన్నారు. నగరంలో టిడ్కో ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక, రెవెన్యూకు సంబంధించి ఆక్రమణల క్రమబద్ధీకరణ గురించి కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. ఏళ్ల తరబడి ఉంటున్నా రెగ్యులర్ చేయకపోవడంపై నివాసితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారని వివరించగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. గాజువాకలో సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి కొందరు దందాలకు పాల్పడుతున్నారని, ప్రధానంగా పాత గాజువాక ఏరియాలో ఒకరి ఆగడాలకు చెక్ చెప్పడానికి రౌడీషీట్ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే కోరారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ పనితీరు, జీవీఎంసీలో పలు ప్రాజెక్టుల అమలుపై సమావేశంలో చర్చించారు.కాగా జీవీఎంసీలో రెండో డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం అంశాన్ని కొందరు ప్రస్తావించారు. అయితే దీనిపై శనివారం ఉదయం ఎంపీ శ్రీభరత్ నివాసంలో జరగనున్న సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు.

ఫుడ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన

... 5వ పేజీ తరువాయి

బస్సులకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఆ తరువాత స్టార్ హోటళ్ల చెఫ్‌లకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందించారు. పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు జె.మాధవి, ఆర్‌డీ జగదీశ్, ఏపీ టూరిజం ఫోరం ప్రతినిధులు విజయమోహన్, తదితరులు పాల్గొన్నారు.

Hearty Congratulations



Prof. JALADI RAVI
Head-Department of Commerce and Management Studies, Andhra University
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు గౌ॥శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర విద్యాశాఖామంత్రివర్యులు గౌ॥శ్రీ నారా లోకేష్ గారి చేతులు మీదగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం - 2025 తీసుకుంటున్న గౌ॥శ్రీ Prof. JALADI RAVI గార్కిమా హృదయపూర్వక శుభాకాంక్షలు
DR. SRINIVAS PINDI
Vice President - HR & TA, Phenom
DR. D. ATCHIM NAIDU
Chairman - DAN foundation
DR. SSN SRINIVAS
Founder & CEO - HR Talent Solutions Pvt Ltd.
DR. UNB RAJU
Sr. Vice President - HR, Aurobindo Pharma Ltd.
DR. MASTHAN SHARIF SHAIK
M.D, Eswar College of Engineering
Dr. D. Anand Prasad | Dr. K. Ramana Babu
Dr. Gangadhara Rao. U | Dr. N. Bharanidhar
Dr. Nivedita Nahak | Dr. A. Sahithi Patnaik
K. Ashok Chakravarthi | T. Santhosh Kumar
V. Deepthi Sukhavan | B.V. Vinay Kumar
Dr. K. Hari Hara Raju | Dr. Kiran Kumar Puchakayala
D. Aishwarya Mary Benzi | Dr. V. Vidya Prathima
Dr. K. Santhi Babu | Dr. K. Sushmita

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇందిరానగర్ 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల్లో భాగంగా చెట్ల కొమ్మలను నరికే కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో విమ్స్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు జోన్-1 ఆపరేషన్స్ విభాగం ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరానగర్. రాజీవ్‌నగర్, ఆదర్శనగర్, సుందరనగర్, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసినట్టు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గణేశ్ మండపాల్లో అన్న సమారాధనలు

వెంకోజీపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. జీవీఎంసీ 15వ వార్డు పాత వెంకోజీపాలెం యల్లమాంబ నగర్ వద్ద నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పీల వెంకట పరదేశినాయుడు తదితరులు పాల్గొన్నారు.అలాగే 16వ వార్డు హెచ్‌బీ కాలనీ వద్ద బాయ్స్ అండ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, మాజీ డెప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు పాల్గొని అన్న వితరణ చేశారు.

నేడు వినాయక నిమజ్జనం



వెంకోజీపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :గ్రేటర్ పరిధిలోని 15వ వార్డు పాత వెంకోజీపాలెం శెట్టి బలిజ గ్రామంలో రెండు అడుగుల వీధి రోడ్డులో వినాయక పందిరిని ఏర్పాటు చేసి యువకులు నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఉన్న రెండు అడుగుల రోడ్డులో వీధిలో వారు నడిచేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మండపాన్ని కర్రల సాయంతో స్టేజ్ ఏర్పాటు చేసి ఖైరతాబాద్ విగ్రహం రూపంలో గణనాథుడిని ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు ఈ గణనాథుడికి పూజలు నిర్వహించి, శనివారం నిమజ్జనం చేయనున్నట్టు యువకులు పేర్కొన్నారు.

సినిమా గైడ్

- **పరదా** : శారద, శ్రీకన్య లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య-2 (గాజువాక)
- **మేఘాలు చెప్పిన ప్రేమకథ** : రమాదేవి, మోహిని (గాజువాక)
- **బన్ బట్టర్ జామ్** : రమాదేవి, నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య హెవెన్ (గాజువాక)
- **యూనివర్సిటీ** : శ్రీకాంతి
- **వార్-2** : జగదాంబ, రమాదేవి, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శరత్, కామేశ్వరి, సుకన్య (గోపాలపట్నం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కూలీ** : సంగం, వెంకటేశ్వర-1, లీలామహల్, కిన్నెర, శ్రీరామా, గోకుల్, సౌజన్య (గోపాలపట్నం), మినీ మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), లిఖిత (శ్రీహరిపురం),
- **సార్, మేడమ్** : మౌర్య (గోపాలపట్నం),
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా),

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 28, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 56, బెండకాయలు 24, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 32, క్యాబేజీ 18, క్యారెట్ 44, దొండకాయలు 46, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 70, బరబాటి 40, ముల్లంగి 40, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 50, దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 35, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 30, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 36, చిలగడదుంపలు 44, కంద 40, దేముడు చిక్కుడు 74, గోరు చిక్కుడు 34, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం24, మామిడి అల్లం 56, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	121
లైవ్ ధర	141
విత్ స్కిన్	252
స్కిన్‌లెస్	262

తవ్వేసి.. వదిలేస్తారు!

- ఎంవీపీ కాలనీలో కొనసా...గుతున్న భూగర్భ విద్యుత్తు కేబుళ్ల పనులు
- గోతులు సరిగా పూడ్చకపోవడంతో ఇబ్బందులు
- పగటి పూట పనుల నిర్వహణతో అవస్థలు
- సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేయకున్నా పట్టించుకోని అధికారులు



ఎంవీపీ కాలనీలో జరుగుతున్న భూగర్భ విద్యుత్తు పనులు



భూగర్భ విద్యుత్తు కేబుళ్ల కోసం చేపట్టిన తవ్వకాలు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని పలు చోట్ల ఏదో ఒక కారణం చెప్పి తవ్వకాలు చేపడుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పనులు అనివార్యమే అయినప్పటికీ ఆ పనులను సకాలంలో ముగించాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రి సమయంలో పనులు చేస్తే, ట్రాఫిక్ ఉండదు కాబట్టి పనులు త్వరితగతిన పూర్తవుతాయి. కానీ పగటి పూట చేపతుండడంతో వల్ల పనులు ఆలస్యం కావడంతో పాటు, ప్రజలకూ ఇబ్బందిగా ఉంటోంది.

తాజాగా భూగర్భ విద్యుత్తు కేబుళ్ల కోసం తవ్వకాలు, కేబుళ్లు అందులో ఉంచి, తిరిగి కాంక్రీటు వేసే పనులు సాగుతున్నాయి. పని పూర్తయిన వెంటనే అక్కడే ఉంటున్న మిగిలిన నిర్మాణ సామగ్రిని వెంటనే తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. తవ్వకాల వల్ల నిర్మాణ వ్యర్థాలు రోడ్డుపై వదిలేస్తుండడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న రాళ్ల వంటివి వాహనాల టైర్ల కింద పడి ఎగిరి పాదచారులపై పడడంతో వారు గాయాల పాలవుతున్న సందర్భాలు ఉంటున్నాయి. గుత్తేదారులు తగిన జాగ్రత్తలతో పనులు త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



పని పూర్తయినా గుట్టగా వదిలేసినా కాంక్రీట్

భారీ వర్షం.. పెదగదిలి జలమయం

- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు



పెదగదిలి కూడలిలోకి చేరిన వరద నీరు

ఆరిలోవ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పరిసరాలు జలమయమయ్యాయి. సుమారు రెండు గంటల పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలైన హనుమంతవాక కూడలి సిగ్నల్ పాయింట్ డౌన్, పెదగదిలి జంక్షన్, చినగదిలి, సూర్యతేజ నగర్, 13వ వార్డులో గల పైనాపిల్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధానంగా పెదగదిలి జంక్షన్‌లోసుమారు అడుగు వరకు వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ జంక్షన్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు, తోపుడు బండ్లు మునిగిపోయేంతగా వరద నీరు చేరింది.

సాధారణ వర్షాలకే ఈ ప్రాంతాలు నీటి మునుగుతున్నాయి. ఈ సమస్యపై ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోనే వారే లేకుండా పోతున్నారని ఈ ప్రాంతీయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెదగదిలి కూడలిలో గల సర్వీసు రోడ్డులో కూడా ఇదే దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

పాండురంగస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

పెదవాల్తేరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 21వ వార్డు బీచ్ రోడ్డులోని పాండురంగపురంలో శుక్రవారం శ్రీపాండురంగ స్వామి దేవాలయంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్‌గా వి.పద్మనాథం, కమిటీ సభ్యులుగా ఎస్.వెంకటరావు, కె.నాగమణి, జె.పద్మకుమారి, పి.ఊర్మిళాదేవి, ఎ.కనకరాజు, సురేంద్ర, జి.పార్వతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీడీపీ 21వ వార్డు అధ్యక్షుడు పీతల అమరేంద్ర, పాండురంగపురం అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

- ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ (కోల్‌కతా) డైరెక్టర్, 'పద్మశ్రీ' డా.సంగమిత్ర బందోపాధ్యాయ



మాట్లాడుతున్న సంగమిత్ర బందోపాధ్యాయ



సంగమిత్ర బందోపాధ్యాయను సన్మానిస్తున్న నిర్వాహకులు

బీచ్‌రోడ్, సెప్టెంబర్ 5 (ఆంధ్రజ్యోతి) : పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడం విద్యాసంస్థల ప్రథమ కర్తవ్యమని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (కోల్‌కతా) డైరెక్టర్, 'పద్మశ్రీ' డా.సంగమిత్ర బందోపాధ్యాయ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఏయూ కన్వెన్షన్ హాలులో సైన్స్ కాంక్లేవ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలలో కొత్త ఆలోచనలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైన్స్‌లో జరిగిన పరిశోధనా ఫలితాలు ప్రపంచాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు. శాస్త్రవిజ్ఞాన రంగంలో పరిశోధనలు చేపట్టే వారికి సాంకేతిక పరికరాల సమర్థ వినియోగంపై తప్పనిసరిగా అవగాహన ఉన్నప్పుడే పరిశోధన ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. సైన్స్ వైపు యువత దృష్టి సారించేలా వారి ఆలోచనల్లో మార్పు వచ్చేలా బోధన సిబ్బందితో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నూతన ఒరవడులను సృష్టించాలని పిలుపునిచ్చారు. శాస్త్ర, సాంకేతిర రంగాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యం, అంకితాభావం, కష్టపడే గుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. మన ఆలోచనలు ఎపుడూ వినూత్నంగా ఉండాలని సూచించారు. టైమ్ మేనేజెమెంట్, కెరీర్ ప్లానింగ్, ప్రాజెక్ట్ మీద దృష్టి సారించాలన్నారు. ఎవరూనా ఎంచుకునే రంగంలో ఉన్నతమైన ఆలోచనలు రూపొందించుకోవాలని సూచించారు.

భారత వాతవరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఉద్యోగం సాధించడం అంటే కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌పై ఆధారపడి ఉందన్నారు. ఈ తరం యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఏ రంగంలోనైనా ఆధునిక మార్పులను అవగాహన చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. 'పద్మభూషణ్' డాక్టర్ పి.కోటేశ్వరం మాట్లాడుతూ ప్రస్తుతం వాతవరణంలో జరుగుతున్న మార్పులు, పరిణామాలను వివరించారు. గ్లోబల్ వార్మింగ్ అనేది విపరీతంగా పెరిగిపోతోందని, దీనివల్ల సముద్ర జలాల ఉష్ణోగ్రత సైతం పెరుగుతోందన్నారు


కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జీపీ రాజశేఖర్, సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ మోహనరావు, జేఎన్టీయూ (కాకినాడ) వైస్ చాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహన్, ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్ సూరి భగవంతం, హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్ డి.రఘునాథరావు, రిజిష్టర్ కె.రాంబాబు, రెక్టార్ ఎస్.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్యులకు అవార్డుల ప్రదానం

- పలు విద్యాసంస్థల్లో ఘనంగా గురుపూజోత్సవం
- గురువులకు సత్కారాలు
- సర్వేపల్లికి ఘన నివాళి



ఏయూ వీసీ జీపీ రాజశేఖర్‌తో బెస్ట్ అకడమీషన్ ఆఫ్ ద ఇయర్ 2025 అవార్డు అందుకున్న ఆచార్యులు



ఏయూ విద్యా విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వపు ఆచార్యులను సత్కరించిన విద్యావిభాగం అధికారులు

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రా యూనివర్సిటీలో పలువురు ఆచార్యులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట బెస్ట్ అకడమీషన్ ఆఫ్ ద ఇయర్-2025 అవార్డులను అందజేశారు. ఏయూ సెనేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ పాల్గొని ఈ అవార్డులను అందజేశారు. లా కళాశాల ప్రిన్సిపాల్ కె.సీతామాణిక్యం, సైన్స్ కళాశాల కెమిస్ట్రీ విభాగ ఆచార్యులు డీవీవీ శైలజ, ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఆచార్యులు కె.వెంకటరావులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం గర్వకారణమన్నారు. ఈ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఎస్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఎ.నరసింహారావు,ఎంవీఆర్ రాజు,జి.గిరిజాశంకర్ పాల్గొన్నారు.

ఏయూ విద్యా విభాగంలో...

విశాఖపట్నం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి):. ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యావిభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యావిభాగం విశ్రాంతాచార్యులు అట్లూరి శ్యామ్, భాస్కరాచార్యులు, టినిర్మలజ్యోతి, ఎం. మదన్మోహన్ లను విభాగం తరపున సత్కరించారు. ఈ సందర్భంగా విభాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలను మిళితం చేస్తూ చిన్నారులకు జ్ఞానాన్ని అందించిన భారతీయ ఉపాధ్యాయులు ఆదర్శనీయులన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇసుకతోటలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో గురుపూజోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎస్.రమణి పూలమాలను అలంకరించి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులంతా బుద్ధిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో...

పెదవాల్తేరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మానసిక దివ్యాంగులకు ఎటువంటి స్వార్థం లేకుండా కన్న పిల్లల్లా భావించి విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను గౌరవించుకోవడం ఆనందంగా ఉందని విశాఖపట్నం నార్త్ ఈస్ట్ క్లబ్ ఫౌండర్, డిఫెన్స్ మాజీ చీఫ్ ఇంజనీర్ చెరుకు శ్రీరామమూర్తి, ప్రెసిడెంట్ నీలకంఠేశ్వరావు పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పెదవాల్తేరులోని హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో 200 మంది మానసిక దివ్యాంగుల పిల్లలకు సేవలు అందిస్తున్న 30 మంది ఉపాధ్యాయులను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు, చీరలు, దుస్తులు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు, ప్రకాష్ పాల్గొన్నారు.



పెదవాల్తేర్ : హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో...



వెంకోజీపాలెం : సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

- నిందితుడు నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి

ఎండాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ తెరిచి మహిళకు చెందిన ఫొటోలను మార్ఫింగ్ చేసి, వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పెడతానంటూ బెదిరిస్తున్న వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నగరానికి చెందిన మహిళకు గుర్తు తెలియని ఇన్‌స్టాగ్రామ్ ఐడీ నుంచి ఆమె ఫొటోలను మార్ఫింగ్ చేసి పెడుతున్నాడు. మార్ఫింగ్ చేసిన ఫొటోలను చూపి బెదిరిస్తూ న్యూడ్ కాల్స్ చేయమని ఒత్తిడి చేస్తూ మానసికంగా హింసకు గురి చేస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు సాంకేతికతను వినియోగించి నంద్యాల జిల్లాకు చెందిన నిందితుడు వెలపు గురునాథ్‌గా గుర్తించి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిని వదిలేది లేదని పోలీసులు హెచ్చరించారు.

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ



గ్రంథాలయానికి పుస్తకాలను అందజేస్తున్న గుడస బాలకృష్ణ, పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ గిరిజన్ భవనలో ఉన్న గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం డీఐజీ గుడస బాలకృష్ణ శుక్రవారం అందజేశారు. ఈ గ్రంథాలయానికి గిరిజన విద్యార్థులు ఎక్కువగా వస్తుంటారు. గ్రూప్ 1, 2, ఆర్ఆర్‌బీ, ఎస్సెస్సీ, బ్యాంకు ఉద్యోగార్థులకు ఉపయోగపడే పలు పుస్తకాలను అందించారు. డీఐజీతో పాటు ఆయన వద్ద పని చేస్తున్న ఉద్యోగుల ఆర్థిక సాయంతో వీటిని కొనుగోలుచేసినట్టు గిరిజన సంఘం నాయకులు తెలిపారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి శోభన్‌కుమార్, జిల్లా నాయకులు శతక చిట్టయ్య, వంతల ఆనందరావు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మద్దిలపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పూర్ణా మార్కెట్ ప్రాంతంలో సీసీ కెమెరా టెక్నీషియన్‌గా పని చేస్తున్న వ్యక్తిపై బీరు బాటిల్‌తో దాడి చేసిన వ్యక్తులను శుక్రవారం త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

పూర్ణా మార్కెట్ ప్రాంతానికి చెందిన పిల్లి నాగనూకరాజు (24) సీసీ కెమెరాల టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. అతడికి దగ్గర బంధువైన తేజకు గురువారం సాయంత్రం కొంతమంది వ్యక్తులతో పెదవాల్తేరు పోలమాంబ ఆలయం దరి గొడవ జరిగింది. దీంతో భయపడిన తేజ తన బంధువైన అప్పారావును పిలిచాడు. అప్పారావు వసతిగృహం వద్దకు వచ్చి గొడవలో కలగుజేసుకున్నాడు. దీంతో వినయ్ అనే విద్యార్థి పక్కనే ఉన్న బీరు బాటిల్‌తో అప్పారావు తలపై బలంగా మోదాడు. దీంతో అప్పారావు తలపై తీవ్ర గాయమై రక్తస్రావమైంది. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు వినయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడికి ఆస్పత్రికి తరలించారు. కాగా ఇరువర్గాల మధ్య గొడవకు ప్రేమ వ్యవహారం కారణమని తెలుస్తోంది. ఓ యువతి కోసం ఇద్దరు మధ్య జరిగిన కొట్లాట ఇరు వర్గాలు దాడులు చేసుకునే పరిస్థితి వచ్చినట్టు సమాచారం.

విశ్రాంత వేద పండితుడు ఆంజనేయశర్మ శివైక్యం



ఆంజనేయశర్మ (ఫైల్)

సింహాచలం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి) : అప్పన్న సన్నిధిలో నాలుగు దశాబ్దాల పాటు వేదపారాయణలు చేసిన ప్రముఖ పండితుడు వడలి ఆంజనేయ శర్మ (83) గురువారం రాత్రి అనారోగ్యంతో ప్రహ్లాదపురంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల దేవస్థానానికి చెందిన వేద పండితులు గోదావరి సురేశ్ శర్మ, కపిలవాయ్ అగ్నిరామ్‌కుమార్ శర్మ, రామాయణం జగన్మోహన్‌శర్మ, ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

అలాగే దేవస్థానంలో మాలిగా విధులు నిర్వహిస్తున్న ఎస్. పైడిరాజు (58) శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇష్టానుసారం చెట్ల తొలగింపు



వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నరికి వేసిన చెట్లు

ఎండాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో భవన నిర్మాణదారులు ఇష్టానుసారం చెట్లను తొలగిస్తున్నారు. కొన్నేళ్ల తరబడి నుంచి ఉన్న ఈ చెట్లను నరికివేస్తుండడంతో పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలోని వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న చెట్టును ఇలానే నరికివేశారు. చెట్లను ఇష్టానుసారం తొలగిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నవిమర్శలు వినిపిస్తున్నాయి.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ఆరిలోవ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గురుపూజోత్సవం సందర్భంగా ఏయూలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకృష్ణాపురంలో గల అంబేడ్కర్ గురుకులం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.ప్రధానంగా దేశనాయకులు, ప్రదాన మంత్రి, వైద్యులు, ఇంజనీర్లు వేషధారణతో నిర్వహించిన ప్రదర్శన అలరించింది.. ఈ ప్రదర్శనకు కన్సోలేషన్ బహుమతి లభించడం పట్ల స్కూలు ప్రిన్సిపాల్ రత్నవల్లీ, పీడీ సాగర్ ఆనందం వ్యక్తం చేశారు.

తుఫాన్ హెచ్చరిక కేంద్రాన్ని సందర్శించిన ఐఎండీ డీజీ



మృత్యుంజయ మహాపాత్రను సత్కరిస్తున్న భారతి సాబ్దే, ఐఎండీ కేంద్రం సిబ్బంది

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చినవాల్తేర్‌లోని తుఫాన్ హెచ్చరిక కేంద్రాన్ని శుక్రవారం భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్‌మృత్యుంజయ మహాపాత్ర సందర్శించారు. ఏయూలో సైన్స్ కాంక్లేవ్‌లో పాల్గొన్న అనంతరం ఆయన తుఫాన్ హెచ్చరిక కేంద్రానికి వెళ్లి అక్కడ అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహాపాత్రను తుఫాన్ హెచ్చరిక కేంద్రం డైరెక్టర్ భారతి సాబ్దే సత్కరించారు. కార్యక్రమంలో తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారులు కేవీ. శ్రీనివాసరావు, సముద్రాల జగన్నాథకుమార్ తదితరులు పాల్గొన్నారు.

8న ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా

కంచరపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 8న ప్రధాన మంత్రి నేషనల్ అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పాత ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేళాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే, హిందుస్థాన్ షిప్‌యార్డు, ఆల్ ఇండియా రేడియో, మేథా సర్వో డ్రైవ్స్, జయభారతి ఆటో మొబైల్స్ తదితర సంస్థలు పాల్గొని యువతకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తాయన్నారు. ఐటీఐ కోర్సులు పూర్తిచేసి అప్రంటీస్ పూర్తిచేయని అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అప్రంటీస్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆసక్తి, అర్హత గల ఐటీఐ అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు అన్ని ధ్రువపత్రాలతో కంచరపాలెం పాత ఐటీఐ వద్దకు హాజరుకావాలని శ్రీకాంత్ సూచించారు.

దుర్గాలమ్మ ఆలయానికి ఏసీల వితరణ



ఆలయ సిబ్బందికి ఏసీలు అప్పగిస్తున్న సాకేత్

మహారాణిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ ఆలయానికి వాసుపల్లి సాకేత్ రూ.50 వేలు విలువచేసే రెండు ఏసీలను బహూకరించారు. శుక్రవారం పూర్ణా మార్కెట్ వద్ద అమ్మవారి ఆలయానికి వెళ్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ శాసనసభ్యుడు వాసుపల్లి గణేశ్‌కుమార్ కుమారుడైన సాకేత్ రెండు టన్నుల సామర్థ్యం గల ఏసీలను ఆలయ సిబ్బందికి అప్పగించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు..

జనసేన వార్డు అధ్యక్షుడి ఉదారత

మహారాణిపేట 29వ వార్డు దండుబజారు సచివాలయానికి జనసేన పార్టీ స్థానిక వార్డు అధ్యక్షుడు అంగటి శ్రావణకుమార్ ప్రింటర్‌ను బహూకరించారు. ప్రింటర్ లేక ధ్రువీకరణ పత్రాలు పొందలేక దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో శ్రావణ కుమార్ తన సొంత నిధులు రూ.30 వేలతో స్కాన్‌జెట్ ప్రింటర్‌ను ఉద్యోగులకు అందజేశారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైల్లో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పట్టుకుని అతని నుంచి రూ.49 వేల విలువ చేసే 9.8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు నిర్వహిస్తుండగా బిహార్‌కు చెందిన సోనుకుమార్ సింగ్ (25) గంజాయి రవాణా చేస్తూ దొరికిపోయాడు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు.

కామెడీ షో ప్రదర్శన రేపు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఈ నెల 7న 'వినోదాల విందు కామెడీ షో' నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు ఎం.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. పౌర గ్రంథాలయంలో సాయంత్రం 6.30 నుంచి వివిధ స్కిట్స్ ప్రదర్శిస్తారన్నారు. తనతోపాటు జబర్దస్త్ ప్రకాష్, డేవిడ్‌రాజు, ఆర్.వి.రమణ, కోరుకొండ శేషగిరిరావు, కుమారి, పుష్కమి, ఎస్.ఎస్.నాయుడు అప్పటికప్పుడు రాసుకునే స్కిట్స్ ప్రదర్శన ఇస్తారని తెలిపారు. హాస్య ప్రియులు ఉచితంగా పాల్గొనవచ్చన్నారు.

అనారోగ్య పీడితునికి ఆర్థిక సహాయం

జ్ఞానాపురం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బాబుకాలనీలో నివాసం ఉంటూ అనారోగ్యంతో బాధపడుతున్న టెంక వెంకటరమణకు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసీపీ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్‌లు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న తమ దృష్టికి ఏదైనా సమస్య తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'శెట్టి బలిజల ఐక్యతకు కృషి'



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కట్టా మల్లేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు

సీతంపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శెట్టిబలిజల ఐక్యతను చాటేందుకు ఈ నెల 28న ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో సమ్మేళనం, ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా మల్లేశ్వరరావు తెలిపారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరిచయ వేదిక బ్రోచర్‌ను సంఘం ప్రతినిధులు విడుదల చేశారు. సమావేశంలో పాల్గొనదలచినవారు ఈ నెల 15 లోగా తమ పేర్లను 9000166144 ఫోను నెంబర్ ద్వారా నమోదు చేసుకోవాలని మల్లేశ్వరరావు సూచించారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు పిల్లి జయరామ్, కాండ్రేకుల ఉమావెంకట్ మహేష్, కదలి సత్యనారాయణ, కదలి సుబ్బారావు, సంపంగి చంద్రకాంత్, కట్టా శ్రీకాంత్, చెల్లుబోయిన నాగేశ్వరరావు, బొంగు రాజారావు, గంగరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ మార్గనిర్దేశకులు



డాబాగార్డెన్స్‌లో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినికి సత్కారం



మురళీనగర్ బాలభాను స్కూల్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులతో కమల్ బైద్ తదితరులు

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సమాజం ఉత్తమ మార్గంలో పయనించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం డాబాగార్డెన్స్‌లోని హోటల్ చంద్రాలో ఎస్టీయూ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి, తండ్రి తరువాత అంత ప్రాధాన్యత గురువుదేనన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ఉపాధ్యాయుడు సమాజ నిర్దేశకుడని పేర్కొన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.హర్షవర్ధన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై ఉపాధ్యాయుల ప్రభావం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. పైడిరాజు మాట్లాడుతూ ఏటా సంఘం తరపున పలువురు టీచర్లను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్. స్వామి, మహిళా విభాగం ప్రతినిధులు పద్మావతి, సునీత, సీనియర్ నాయకులు రామిరెడ్డి, పీడీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత్‌కుమార్, రవి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ సమాజానికి రూపశిల్పులు

సీతంపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంటర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్థ సెంట్రల్ మేనేజర్ వరదా రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి నిశ్శబ్ద రూపశిల్పులని కొనియాడారు. గొప్ప పండితుడు, తత్వవేత్త డాక్టర్



మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంటర్‌లో.

సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, మనం ఉత్తమంగా రూపుదిద్దుకోవడానికి ప్రేరేపిస్తారన్నారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అధ్యాపకులు పరిశ్రమలో గొప్ప అనుభవజ్ఞులని, విద్యార్థులకు బోధించేటప్పుడు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ప్రత్యేక సాంకేతికతలపై వారు ఎల్లపుడూ దృష్టి పెడతారని వివరించారు. అనంతరం అధ్యాపకులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాయులు, ఫ్యాకల్టీ ఎం.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మురళీనగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మురళీనగర్ బాలభాను స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ వేడుకల్ని నిర్వహించారు. జగద్గురు పీఠం వ్యవస్థాపకుడు మాస్టర్ ఇ.కె.శతజయంతి సందర్భంగా చేపట్టిన వేడుకల్లో ఏసిఎస్ ఇన్ఫోటెక్ ఛైర్మన్ కమల్ బైద్ విశిష్ట అతిథిగా హాజరై, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు 40 మందిని సత్కరించారు. యూనివర్సల్ యూత్‌క్లబ్, మాధవధార మహిళా క్లబ్ ప్రతినిధులు సంయుక్తంగా ఈ వేడుకల్ని నిర్వహించారు.

గణిత ఉపాధ్యాయురాలికి అవార్డు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైల్వేన్యూకాలనీలోని కేఎన్ఎం బాలికల పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రామలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఏయూ అంబేడ్కర్ భవన్‌లో జరిగిన వేడుకల్లో ఆమెకు ఈ అవార్డును విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌లు ప్రదానం చేశారు.

విశ్వతేజ పాఠశాలలో..

తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐ.భాస్కరరావు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెంలో..

వెంకన్న సన్నిధిలో సుదర్శన హవనం

సింహాచలం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సింహగిరి కొండ దిగువన పద్మావతి, అలిమేల్‌మంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హవనం శుక్రవారం నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆవిర్భావ నక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకుని నెలకొకసారి లోక కల్యాణార్థం సుదర్శన హవనం చేయడం ఆనవాయితీ. ఈమేరకు సుప్రభాత సేవ, ప్రభాతారాధనలు ముగిసిన తరువాత యజ్ఞమూర్తిగా సుదర్శన పెరుమాళ్‌ను ప్రత్యేక వేదికపై ఉంచి, ఆగమశాస్త్ర ప్రకారం కార్యక్రమం నిర్వహించారు.

గురువులు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే బాధ్యతను, సామాజిక స్పృహను కలిగి ఉండాలని ఏయూ ప్రొఫెసర్ పి.ప్రేమానందం అన్నారు.శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం, బీఎస్ఆర్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పుస్తకాలు చదివించడం మాత్రమే చదువుకాదని ఉన్నత జీవన విధానం నేర్పించాలన్నారు.అనంతరం నగరంలోని సేవా దృక్పథంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కామెకల్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కే.వెంకటరమణ, రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.అభిమన్యు, జి.ప్రియాంక, బుజ్జి, రఘుపతి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ ప్రేమానందంను సత్కరిస్తున్న అల్లూరి, రోటరీ, బీఎస్ఆర్ ప్రతినిధులు

ఇల్లు ఖాళీ చేయమంటే రూ.5 లక్షలు డిమాండ్ చేస్తున్న మహిళ

» చర్యలకు సీపీ బాగ్చి ఆదేశం

సీతంపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఒంటరి మహిళ పిల్లలతో ఉందని జాలితో ఇల్లు అద్దెకు ఇస్తే మూడేళ్ల బాగానే ఉండి, ఇల్లు ఖాళీ చేయమంటే తిరిగి రూ.5 లక్షలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తోందంటూ ముద్దాడ శంకర్ అనే ఇంటి యజమాని నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సీతంపేట శాంతిపురంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శాంతిపురంలో ప్రతి నెల రూ.3 వేల అద్దె ఒప్పందంపై ఇంటిని ఆ మహిళకు ఇచ్చారు. కొంతకాలం తరువాత ఆమె అద్దె చెల్లించడం మానేసింది. దీంతో ఇల్లు ఖాళీ చేయాలని ఆమెకు చెప్పగా, తనకు రూ.5 లక్షలు ఇస్తేనే వెళ్లిపోతానని పేర్కొంది. అద్దె చెల్లించమంటే దుర్భాషలాడుతూ, తమపై అభాండాలు వేస్తోందన్నారు. దీంతో నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చిని కలిసి తమ వద్ద గల ఆధారాలు చూపినట్లు తెలిపారు. తక్షణమే ఆ మహిళ చేత ఇల్లు ఖాళీ చేయించాలని ఆయన ద్వారకా పోలీసుల్ని ఆదేశించినా వారు సరిగా స్పందించడం లేదని శంకర్ వాపోయారు. ఈ విషయమై ద్వారకా పోలీసు స్టేషన్ సీఐ వెంకటరమణను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా శంకర్ ఫిర్యాదు మేరకు ఆమెను పిలిపించి ప్రశ్నించామన్నారు. డబ్బులు ఇంటి యజమానికి ఇచ్చినట్లు పత్రాలు, ఆధారాలు చూపించాలని, లేకుంటే ఖాళీ చేయమని చెప్పి కొద్ది సమయం ఇచ్చామన్నారు. ఆమె ఇల్లు ఖాళీ చేయకపోతే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో షెడ్డు నిర్మాణం



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితరులు

మహారాణిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి షెడ్ నిర్మించేందుకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ముందుకు వచ్చారు. తన సొంత నిధులు రూ.2 లక్షలిచ్చారు. మహారాణిపేటలోని 29వ వార్డు పెంటవీధిలో షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు జనసేన అధ్యక్షుడు అంగటి శ్రావణ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ, మన్యాల శ్రీనివాస్, టీడీపీ, బీజేపీ నాయకులు ఉరుకూటి గణేష్, దేవాడ శేఖర్ పాల్గొన్నారు.

కన్నులపండువగా దుర్గాగణపతి ఊరేగింపు



వినాయకుడి ఊరేగింపులో కళాకారుల ప్రదర్శన

సీతంపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీతంపేట కూడలిలో గల దుర్గాగణపతి ఆలయంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ జి.రమాభాయి, ఉత్సవ కమిటీ ఛైర్మన్, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నటరాజన్ అర్చక బృందం వేదమంత్రాలతో గణపతి హోమం, పంచామృతాలతో, ఫలరసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం బుద్ధి సిద్ధి సమేతంగా దుర్గాగణపతి ఉత్సవమూర్తులను పూల పల్లకిపై పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. దీంతో పాటు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కాళికా దేవి నాట్యాలు, కోలాటం, తీన్‌మార్, గరిడి తదితర నృత్యాలతో నిర్వహించిన ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్తులు పల్లకి మోయడానికి ఆసక్తి చూపారు. ఊరేగింపులో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈఓ రమాభాయి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ సారిపిల్లి గోవింద్‌లు చర్యలు చేపట్టారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బీజేపీ నాయకురాలు శ్యామలా దీపిక, సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బుద్ధి సిద్ధి సమేతంగా వినాయకుడిని పల్లకిపై ఊరేగిస్తున్న భక్తులు

నేడు ఉత్సవాల ముగింపు

జ్ఞానాపురం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దుర్గా యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో గోకుల్ పార్కు వద్ద 32వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కాణిపాకం వినాయకుని ఉత్సవాలు శనివారం ముగుస్తాయని సంఘం ప్రతినిధి కోరాడ శివ తెలిపారు. శుక్రవారం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాన్వెంటు కూడలిలోని శ్రీవైష్ణవి టోకు కాయగూరల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 35వ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొణతాల వీర్రాజు, విల్లూరి పరమేశ్వరరావులు తెలిపారు. శనివారం మార్కెట్‌కు సెలవు ప్రకటించారు.



గోకుల్ పార్కు వద్ద అన్నదానం

మందుబాబుల అడ్డాగా బిర్లా జంక్షన్ హైవే

» కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్

» సమీపంలోనే ఎక్సైజ్ కార్యాలయం

» అయినా పట్టించుకోని అధికారులు

మురళీనగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రహదారుల పక్కన, సర్వీసు రోడ్ల వెంట మందుబాబుల హడావిడి పెరిగింది. ప్రైవేటు వైన్ షాపుల సంఖ్య పెరగడంతో ఎక్కడ చూసినా బహిరంగంగా మద్యం తాగుతూ కనిపిస్తున్నారు. రోడ్డు... పార్కు... ఆఖరికి శ్మశానాన్ని కూడా అడ్డాగా చేసుకుని మద్యం సీసాలు పట్టుకుని ముచ్చట్లు పెడుతున్నారు. 50వ వార్డు బిర్లా జంక్షన్ హైవేలోని ఓ వైన్ షాప్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్మారక విగ్రహం పక్కనే చెట్టు చాటున ఫుట్ పాత్‌పైనే పరదాలు కట్టి హల్‌చల్ చేస్తున్నారు. వైన్‌షాపులో మద్యం కొనుగోలుచేసి హైవే రోడ్డులోనే సోడా, శీతల పానీయాలు కలిపి తాగుతూ దారిన పోయేవారిని హడలెత్తిస్తున్నారు. ఏటీఎం సెంటరుకు ఆనించి ఉన్న గోడకు రెండు వైపులా పరదాలు కట్టారు. పైన చెట్టు నీడ ఉంది. ఆ పక్కనే బాబాసాహెబ్ 15 అడుగుల స్మారక విగ్రహం ఉంది. నాలుగు రోడ్ల బిర్లాజంక్షన్‌లో ఈ తంతు రోజు కనిపిస్తున్నా, ఎదురుగా ఉండే ట్రాఫిక్ పోలీస్‌కి గానీ, కూతవేటు దూరంలోనే ఉన్న మాధవధార ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కార్యాలయ అధికారులకు గానీ ఈ బాగోతం కానరావడం లేదు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే విద్యార్థినులు ఇబ్బందిపడుతున్నారు. తాగిపడేసిన సీసాలు, గ్లాసులు, పేరుకుంటున్న చెత్తను జీవీఎంసీ సిబ్బంది శుభ్రపరిచి మరుసటి రోజు కోసం అందుబాటులో ఉంచుతారు. ఇది సమష్టి సహకారంతో నడుస్తున్న అనధికార పర్మిట్ రూమ్ లాంటి ప్రత్యేక ఏర్పాటుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం విడ్డూరం. పరిస్థితి చేయి దాటకముందే మందుబాబుల ఆగడాలు అరికట్టాలని స్థానికులు సూచిస్తున్నారు.



హైవే సర్వీసు రోడ్డులో పట్టపగలే మందుబాబులు

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



వన్‌టౌన్ ప్రాంతంలో జరిగిన వేడుకల్లో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ముస్లిం మతపెద్దలు

డాబాగార్డెన్స్/మహారాణిపేట/మురళీనగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త జయంతి వేడుక (మిలాద్-ఉన్ నబి)లను ముస్లింలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీరత్ కమిటీ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ పాత జైల్‌రోడ్డులో శాంతిర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లింలు ఇక్కడకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇస్లామిక్ జెండాలు చేతపట్టుకుని చిన్నారులు, తెల్లటి గుర్రాలు, ఒంటెలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రవక్త సూక్తులను స్మరించుకున్నారు. సీరత్ కమిటీ అధ్యక్షుడు మునీర్‌ఖాన్ బాబా మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు ప్రవక్త అప్పట్లోనే పరిష్కారం చూపారని, ఆయన బోధనలు మానవాళికి అనుసరణీయమన్నారు. ప్రధాన కార్యదర్శి జిలానీ, కోశాధికారి అసిఫ్, బర్కత్ అలీ, అలీసింకా, షబ్బీర్, రఫీ తదితరులు ప్రసంగించారు. పాత జైల్‌రోడ్డు నుంచి జగదాంబ జంక్షన్ మీదుగా వన్‌టౌన్ కోటవీధిలోని దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్గా వద్ద ముస్లిం మత గురువులు ఫాతిహా నిర్వహించారు. నిర్వాహకులు తబరుక్ పంపిణీ చేశారు. ప్రేమ, శాంతి, సహనం ప్రతిబింబించే మిలాద్ ఉన్ నబీ వేడుకలను వన్‌టౌన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సెంట్రల్ పార్కు నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ సమావేశం నిర్వహించి నమాజ్ చేశారు. దక్షిణ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్‌లు ముస్లిం మత పెద్దలకు శుభాకాంక్షలు తెలిపారు. మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీ మసీదులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం సామూహిక నమాజ్‌లో ఇమామ్ (మత గురువు) పవిత్ర పండుగ సందేశాన్ని అందించారు. మహ్మద్ ప్రవక్త బోధనల్ని అనుసరిస్తూ అందరూ సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆకాంక్షించారు. పరస్పర సౌహార్ద్ర భావనతో మెలగాలని హితవు పలికారు. మురళీనగర్, ఎన్‌జీజీఓస్ కాలనీ, మాధవధార ప్రాంతాల్లోని ముస్లింలుపాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గం టీడీపీ వార్డు కమిటీలు ఖరారు

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో 16 వార్డు కమిటీలు, 14 క్లస్టర్ ఇన్‌చార్జిలను నియమించారు. శుక్రవారం విశాఖ ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన లాసన్స్‌బే కాలనీలోని ఎంపీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని 17 వార్డుల్లో 16 వార్డులకు అధ్యక్ష, కార్యదర్శుల ఎంపికపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. త్వరలో 16 వార్డు కమిటీల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు. అనంతరం ఆయా వార్డులలో అధ్యక్ష, కార్యదర్శులు తమ పరిధిలో మొత్తం కమిటీలను నియమిస్తారు. ఈ సమావేశానికి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జి, ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పాముల సంచారంతో భయం..భయం



ఇటీవల స్థానికులు చంపిన కొండచిలువ

మాధవధార, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మాధవధార కొండ చివర ప్రాంతాల్లో పాముల బెడద తీవ్రంగా ఉంది. రాత్రింబవళ్లు కళ్లెదుట సంచరిస్తున్న విషసర్పాలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. అధిక శాతం కొండ వాలు, ఖాళీ భూములు, మాధవధార తోటలను ఆనుకుని ఉన్న ఉడాకాలనీ లేఅవుట్ ప్రాంతాలు సహా మాధవధార పుణ్యక్షేత్రం చేరే దారిలోనూ జీడి, మామిడితోటల నుంచి సర్పాల సంచారం అధికంగా ఉంది. ఆదివారం ఉడాకాలనీ చివరి బస్టాపు వద్ద నివాసాల ఎదుట కనిపించిన కొండ చిలువను స్థానికులు కొట్టి చంపారు. గెడ్డను అనుకొని పెరుగుతున్న మొక్కలు, చెట్లను ఆవాసాలుగా చేసుకున్న పాముల సంచారం వల్ల గెడ్డ పక్కనే ఉన్న పద్మావతి పార్కులో ఆహ్లాదానికి చేరే స్థానికులు భయంభయంగా వ్యాయామాలు చేసుకోవాల్సి వస్తోంది. కొండ పక్కనే ఉన్న సింహాద్రి పార్కు వద్దా ఇదే బెడదతో పాదచారులు, నివాసితులు ఆందోళన చెందుతున్నారు. గెడ్డ అంచున ఉన్న ఇళ్ల కిటికీ షేడ్‌లపై తలదాచుకున్న పామును ఇటీవల స్నేక్ క్యాచర్ సాయంతో పట్టుకున్నారు. ఇళ్ల ముందే ఉన్న కాలువ గట్ల దిగువన చేరి పిల్లలు పెట్టిన పాములను స్థానికులు గెడ్డలో విడిచి పెట్టారు. మాధవధార, మురళీనగర్, ఎన్‌జీజీఓస్ కాలనీ, వైభవ వేంకటేశ్వర స్వామి మందిరం, కొండ ప్రాంతాల్లో పాముల సంచారంతో కలకలం రేగుతోంది.

ఫుడ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన

... 5వ పేజీ తరువాయి

బస్సులకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఆ తరువాత స్టార్ హోటళ్ల చెఫ్‌లకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందించారు. పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు జె.మాధవి, ఆర్‌డీ జగదీశ్, ఏపీ టూరిజం ఫోరం ప్రతినిధులు విజయమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఆర్‌సీ

... 5వ పేజీ తరువాయి

తెలియజేయాలన్నారు. నగరంలో టిడ్కో ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక, రెవెన్యూకు సంబంధించి ఆక్రమణల క్రమబద్ధీకరణ గురించి కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. ఏళ్ల తరబడి ఉంటున్నా రెగ్యులర్ చేయకపోవడంపై నివాసితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారని వివరించగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. గాజువాకలో సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి కొందరు దందాలకు పాల్పడుతున్నారని, ప్రధానంగా పాత గాజువాక ఏరియాలో ఒకరి ఆగడాలకు చెక్ చెప్పడానికి రౌడీషీట్ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే కోరారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ పనితీరు, జీవీఎంసీలో పలు ప్రాజెక్టుల అమలుపై సమావేశంలో చర్చించారు. కాగా జీవీఎంసీలో రెండో డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం అంశాన్ని కొందరు ప్రస్తావించారు. అయితే దీనిపై శనివారం ఉదయం ఎంపీ శ్రీభరత్ నివాసంలో జరగనున్న సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు.

విరాళాల పుస్తకం అదృశ్యం!

... 5వ పేజీ తరువాయి

ఇవ్వని సంప్రదాయం ఇంకా ఇప్పటికీ కొనసాగుతున్నదని స్పష్టమైంది. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన వెండి మకర తోరణం వివరాలు ఏ రికార్డులోను కనిపించలేదు. దాని బరువు సుమారు 53 కిలోలు ఉంటుందని అంచనా వేశారు. జ్యోతి మాధవి ఈఓగా ఉన్న సమయంలో దాతలు ఇచ్చినట్టు అర్చకులు తెలిపారు. దాని విలువ రూ.42 లక్షలుగా అంచనా వేశారు. ఇదే విషయమై పాత ఈఓ జ్యోతి మాధవిని వివరణ కోరితే...ఆమె 2021 నవంబరులో ప్రముఖ జ్యువెలరీ సంస్థ 32 కిలోల మకరణ తోరణం ఇచ్చినట్టు రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్టు తెలిసింది. అయితే అంతకంటే ఎక్కువ బరువు ఉండడం గమనార్హం.

ఇదిలావుండగా, అధికారి తనిఖీలో రశీదు పుస్తకం 201 నుంచి 300 వరకు సీరియల్ నంబర్లు కలిగింది కనిపించకుండా పోయింది. దాని గురించి ప్రశ్నిస్తే..ఈఓతో సహా ఉద్యోగులంతా అక్కడ..ఇక్కడా వెదికి చేతులెత్తేశారు. అంటే వంద మంది దాతలు ఇచ్చిన విరాళాల లెక్కలు కనిపించకుండా పోయాయి. అవి ఆభరణాలా?, నగదు విరాళాలా?...అనేది తెలియదు. ఈ నివేదికను ఆ అధికారి కమిషనర్ కార్యాలయానికి అందజేసినట్టు తెలిసింది. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో, ఏ విచారణకు ఆదేశిస్తారో వేచిచూడాలి. దేవదాయ శాఖలో అవినీతి శిఖర స్థాయికి చేరితే తప్ప చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. ఇప్పుడు ఏమి చేస్తారో మరి.


సీఎం చంద్రబాబుకు నమస్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు

సీఎంను కలిసిన డీసీసీబీ చైర్మన్ తాతారావు

గాజువాక, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరానికి విచ్చేసిన సీఎం చంద్రబాబును ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు కలిశారు. ఈ సందర్భంగా బ్యాంకు కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. అదే విధంగా రైతులకు మెరుగైన సేవలందించాలని, యూరియా అందుబాటులో ఉంచాలని, రైతులకు అన్ని విధాల సహాయం చేస్తూ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి తనకు సూచించారని కోన తాతారావు తెలిపారు.

తెలుగు యువత అధ్యక్షుడిగా గణపతిరావు

గాజువాక, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడిగా మానాపురం గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా వియ్యపు నరేశ్ కుమార్‌ను రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియమించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెలుగు యువత జిల్లా ఇన్‌చార్జి మొల్లి పెంటిరాజులు వీరిని అభినందించారు.

ముస్లింల శాంతి ర్యాలీ

గాజువాక, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా గాజువక సున్నీ జామా మసీదు నుంచి శాంతి యాత్రగా బయలుదేరి అజీమాబాద్ వీధుల్లో తిరుగుతూ బీసీ రోడ్డు వద్ద బాబా సయ్యద్ మదీనా దర్గ వరకు శాంతి ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వార్థం లేకుండా మెలగాలని, ఒకరికొకరు సహకరించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎండీ.రఫీ, టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాపర్ ప్లేట్ల చోరీపై వాస్తవాలు వెల్లడించాలి

» సీఐటీయూ వినతి

ఉక్కుటౌన్‌షిప్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉక్కు కర్మాగారంలో ఇటీవల చోరీకి గురైన కాపర్ ప్లేట్‌ల వాస్తవాలను యాజమాన్యం వెల్లడించాలని, దొంగతనాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉక్కు యాజమాన్యానికి సీఐటీయూ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రూ.60 లక్షల విలువైన కాపర్ ప్లేట్లను చోరీ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోందని, 1500 కేజీలకు పైగా ఉన్న ఒక్కో కాపర్ ప్లేట్‌ను స్టోర్స్ నుంచి తీసేందుకు యంత్రాలు, లారీలు ఉండాలని, వీటి సహకారంతోనే కాపర్ ప్లేట్‌లను చోరీ చేశారని, వీటి వివరాలు వెల్లడించాలని కోరారు. ఈచోరీ ముఠాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సినిమా గైడ్

- **పరదా** : శారద, శ్రీకన్య లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య-2 (గాజువాక)
- **మేఘాలు చెప్పిన ప్రేమకథ** : రమాదేవి, మోహిని (గాజువాక)
- **బన్ బటర్ జామ్** : రమాదేవి, నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య హెవెన్ (గాజువాక)
- **యూనివర్సిటీ** : శ్రీకాంతి
- **వార్-2** : జగదాంబ, రమాదేవి, మెలోడీ, శ్రీ వెంకటేశ్వర, శరత్, కామేశ్వరి, సుకన్య (గోపాలపట్నం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కూలీ** : సంగం, వెంకటేశ్వర-1, లీలామహల్, కిన్నెర, శ్రీరామా, గోకుల్, సౌజన్య (గోపాలపట్నం), మినీ మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), లిఖిత (శ్రీహరిపురం),
- **సార్, మేడమ్** : మౌర్య (గోపాలపట్నం),
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా),

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 28, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 56, బెండకాయలు 24, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 44, దొండకాయలు 46, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 70, బరబాటి 40, ముల్లంగి 40, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 50, దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 35, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 30, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 36, చిలగడ దుంపలు 44, కంద 40, దేముడు చిక్కుడు 74, గోరు చిక్కుడు 34, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	121
లైవ్ ధర	141
విత్ స్కిన్	252
స్కిన్‌లెస్	262

సమాజాభివృద్ధిలో గురువుల పాత్ర కీలకం


వేపగుంట : బాలాజీ హిల్స్‌లో ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న వెలగపూడి ఉమా మహేశ్వరరావు, తలశిల బలరామ కృష్ణ

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఏయూ పూర్వ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమా మహేశ్వరరావు అన్నారు.శ్రీనగర్‌లో టీఎస్సార్ టీబీకే, యాపిల్ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అమ్మలో ప్రేమ, నాన్నలో బాధ్యతను కలబోసిన వాడే గురువని తెలిపారు. అంతకముందు పలువురు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల చైర్మన్ తలశిల బలరామకృష్ణ మాట్లాడుతూ గురువుల ఔన్నత్యాన్ని, విశిష్టతను తెలిపే ప్రసంగం చేశారు. కరస్పాండెంట్ తలశిల ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగ డానికి ఉపాధ్యాయులు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ప్రిన్సిపల్ ఎస్.విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత మానవత నైతిక విలువలు కలిగిన వారిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అతిథుల చేతుల మీదుగా యాపిల్ రత్న అవార్డు గ్రహీత సంతోషికి రూ.25 వేలు, ఉత్తమ ఉపాధ్యాయులైన డాక్టర్ వై.విజయశ్రీ, వీఎస్ నాయుడు, ఇందిరా తులసి, హరిణిలకు రూ. 10 వేల చొప్పున నగదు అందించారు. మిగిలిన ఉపాధ్యాయులకు రూ.3వేలు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

అగనంపూడిలో...

అగనంపూడి : లేమర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యువకులు, స్థానిక నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయుడు బొండా అప్పారావును ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మిప్రసాద్, వార్డు టీడీపీ అధ్యక్షుడు కర్రి దొశేంద్ర, పాల్గొన్నారు. అలాగే గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురువుల గొప్పతనం గురించి వివరించారు. యువత రాధా కృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవంలో వక్తలు


విశాంత్రి ఉపాధ్యాయుడు అప్పారావుకు సత్కారం

పెద గంట్యాడ గ్రంథాలయంలో..

పెదగంట్యాడ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి పీవీ.రమణ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువు స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి యువతకు ఆదర్శమన్నారు.

ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

పెందుర్తి : మండలంలో ముగ్గురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు లభించాయి. పెందుర్తిలోని వీఎంశ్రీ పాఠశాల హెచ్ఎం చిన్నమ్మాయి, వేపగుంట ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ పీవీ నరసింహం, వేపగుంట ఎంపీపీ పాఠశాల (బ్లైండ్) ఉపాధ్యాయిని అలివేలు మంగ పురస్కారాలు పొందారు. శుక్రవారం ఏయూలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టరు డోలా శ్రీబాల వీరాంజినేయ స్వామి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

వేపగుంటలో...

వేపగుంట : అప్పన్నపాలెం దరి బాలాజీ హిల్స్ అపార్ట్‌మెంట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులను స్థానిక నాయ కుడు పీతల విష్ణు మూర్తి ఆధ్వర్యంలో సన్మానించారు. అధ్యాపకులు సింహాచలంనాయుడు, మూర్తి, తప్పెట శ్రీనివాస్, విశ్రాంత ఎంఈఓ ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, ప్రధానాచార్యులు కె. పవన్ కుమార్, గణిత ఉపాధ్యాయుడు హనుమంతరావుకు శాలువ కప్పి విద్యాభివృద్ధికి వారు చేసిన సేవలను వక్తలు కొనియాడారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం : పల్లా


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాకలో కొత్త అడ్వాన్స్ లైఫ్ సపోర్టు 108 వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన లైఫ్ సపోర్టు వాహనాలు మంజూరు కావడం మంచి విషయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ వాహనాలను పార్కింగ్ చేసేందుకు, సిబ్బందికి షెల్టర్ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 108 వాహన జిల్లా మేనేజర్ ఎం.సురేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఈపీఎస్ 95 పెన్షన్ విధానం అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ

పెదగంట్యాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారికి ఈపీఎస్ 95 పెన్షన్ విధానం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పారిశ్రామిక ప్రాంత శాఖ శుక్రవారం సీడబ్ల్యూసీలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేసినవారు విరమణానంతరం సమాజంలో గౌరవంగా బతికేందుకు అవసరమైన పెన్షన్ ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇప్పుడు ఇస్తున్న పెన్షన్ వారికి వైద్యఖర్చులకు కూడా సరిపోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకోవానలని కోరారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ పారిశ్రామిక ప్రాంత శాఖ అధ్యక్షుడు కణితి అప్పలరాజు అధ్యక్షత వహించారు. సీఐటీయూ నాయకులు వైటీ దాస్, అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు కె దీనబంధు తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గోపాలపట్నం,సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గోపాలపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ బి. సింహాచలంనాయుడు తెలిపారు. గోపాలపట్నం బంక్, నరసింహనగర్, రామకృష్ణనగర్, శ్రీనివాసనగర్, గణేశ్‌నగర్, ఇందిరానగర్, లక్ష్మీనగర్, గోపాలపట్నం మెయిన్ రోడ్డు ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

పలుచోట్ల అన్న సమారాధన

గోపాలపట్నం,సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశ్‌నగర్, నందమూరినగర్, మేహాద్రిగెడ్డ ప్రాంతాల్లో శుక్రవారం అన్నసమారాధనలు నిర్వహించారు. వీటిని జనసేన పార్టీ నాయకుడు బెహరా భాస్కరరావు ప్రారంభించారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు


దాతకు స్వామివారి చిత్రపటం బహూకరణ

వేపగుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై కొలువైన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకుని ఈ పూజలు జరిపారు. తెల్లవారుజామున 5 గంటలకు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో 700 మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వేపగుంటకు చెందిన శ్రీనూతన్, శ్రీభువన్, శ్రీజయ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. వారికి ఆలయ అర్చకుడు శ్రీనివాసస్వామి కల్యాణ వేంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

విమాన్‌నగర్‌లో...

ఎన్ఏడీ జంక్షన్ : జీవీఎంసీ 90వ వార్డు ఎన్ఏడీ విమాన్‌నగర్‌లో కొలువైన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా శ్రవణ నక్షత్ర పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ చేసి, సాయంత్రం గీతాలాపన నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

స్టీల్‌ప్లాంటు పరిరక్షణ సభకు తరలిరండి

సీపీఎం నాయకుల పిలుపు



కరపత్రాలు పంచుతున్న సీపీఎం నాయకులు

మల్కాపురం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈనెల 11వ తేదీన పాత గాజువాకలో జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సీపీఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో త్రినాథ్‌పురంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖకు స్టీల్‌ప్లాంట్ వచ్చిన తరువాత నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, అనేక మంది ఉపాధి పొందారని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఉక్కును ప్రైవేటుపరం చేసేందుకు సిద్ధమవుతుందని, ఇప్పటికే ప్లాంట్‌లో అనేక విభాగాలను ప్రైవేటుపరం చేశారని తెలిపారు.వేల సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, వీఆర్ఎస్ పేరుతో అనేక మంది ఉద్యోగులను బయటకు పంపించేశారని చెప్పారు. ప్లాంట్‌కు రూ.11440 కోట్ల ప్యాకేజీ ఇచ్చామని, లాభాల బాట పట్టిస్తామని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారని, కానీ ఆ నిధుల్లో రూ. 9842 కోట్లను కేంద్రం జీఎస్‌టీ, బ్యాంకుల అప్పుల పేరుతో మళ్లీ తన ఖాతాలో జమ చేసుకుందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు అందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సీపీఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పైడిరాజు, పి. రామారావు, ఎల్. కృష్ణ, బి. అర్జునరావు, జి. గణేశ్వరరావు, బి. ప్రసాద్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

నగరాలు కార్పొరేషన్‌లో పలువురికి స్థానం

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లగా జిల్లాకు చెందిన పలువుర్ని నియమించారు. భీమిలి నియోజకవర్గానికి చెందిన నాగోతి అనిత, పిల్లా నారాయణమూర్తి, నాగోతి సూర్యప్రకాశరావు, పోతిన అప్పలరాజు, గాజువాకకు చెందిన తమ్మిన విజయకుమార్, పశ్చిమకు చెందిన మజ్జి సోమేశ్‌ను నియమించారు.

దుర్గమాంబ ఆలయంలో పూజలు

అగనంపూడి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి ఉక్కు నిర్వాసిత గ్రామాల ఆరాధ్య దేవత దుర్గమాంబ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

8 నుంచి రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు

అక్కిరెడ్డిపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి జిల్లా సాలాపువానిపాలెంలో ఈనెల 8వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఉరుకూటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్, సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో విజేతలకు వరుసగా రూ. 30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ. 10 వేలు బహుమతులు అందజేయనున్నారు. అలాగే పురుషుల జిల్లాస్థాయి పోటీలను కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. పురుషుల విభాగంలో రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు బహుమతులు అందజేయనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు 7680005666 నంబర్‌ను సంప్రతించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

సింహగిరిపై వైభవంగా పవిత్రోత్సవాలు


పూర్ణాహుతి జరుపుతున్న అర్చకులు

సింహాచలం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :వరాహలక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి పూర్ణాహుతి నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై ఆశీనులు చేశారు. వైదికులు ఇప్పటివరకు పారాయణలు చేసిన చతుర్వేదాలు, ఇతిహాసాలు, విష్ణు పురాణం, క్షేత్ర మహత్యం, కృష్ణమయ్య సంకీర్తనలను విన్నపాలు జరిపారు. రాత్రి భక్తులకు దర్శనాలు నిలిపివేసిన తరువాత ప్రత్యేక హవనం చేశారు.శాస్త్ర విధానంలో పూర్ణాహుతి ద్రవ్యాలను భక్తులతో స్పృశింపజేసిన తరువాత వాటిని హోమ కుండంలో వేయడంతో 4 రోజుల పాటు జరిపిన ప్రత్యేక హోమాలకు ముగింపు పలికారు. అలాగే నాలుగు రోజులుగా పూజలు జరిపిన ప్రధాన కలశాన్ని పురోహితులు కరి సీతారామాచార్యులు శిరస్సున దాల్చి అంతరాలయంలో స్వామి సన్నిధిలో ఉంచి పూజలు చేశారు.అందులోని పవిత్ర జలాలతో భక్తులను, ఆలయ సిబ్బంది, అధికారులను ప్రోక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు డా.టిపి రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, దేవస్థానం ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

» గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే పార్టీ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 86వ వార్డు కూర్మన్నపాలానికి చెందిన కొమరాజు సీతామహాలక్ష్మికి సీఎంఆర్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును వార్డు అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ, స్థానిక నాయకుల సమక్షంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టం వచ్చినప్పుడు కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటానని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకుంటున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగుంట. శ్రీనివాస్, ఎం.గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌సిటీ ఆర్టీసీ డిపో తరలింపు ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఎన్ఎంయూ ఆధ్వర్యంలో 7వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి అప్పారావు, రీజనల్ అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ 33 సంవత్సరాల లీజు ముగుస్తుందని ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిందన్నారు. ప్రస్తుతం భూమి విలువ ఆధారంగా లీజు చెల్లించాలని, వడ్డీలేని సెక్యూరిటీ డిపాజిట్‌గా, సేవా చార్జీలగా కోట్లాది రూపాయిలు చెల్లించాలని కోరడం తగదన్నారు. గతంలో నిర్దేశించిన లీజును పొడిగించి సహకరించాలని ఉక్కు ఎన్ఎంయూ కార్మికులు కోరుతున్నారు. దీక్షలో స్టీల్‌సిటీ డిపో అధ్యక్షుడు జి.రామకృష్ణ, లక్ష్మి, ఎన్ఎంయూ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పోర్టుకోలు

పెదగంట్యాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా 75వ వార్డు ముసలినాయుడు పాలెంలోని జామాత అప్పల నర్సమ్మ, ఉరుకూటి వెంకప్పలకు చెందిన ఇళ్ల పోర్టుకోలు గురువారం రాత్రి కూలిపోయాయి, స్లాబు కూడా పెచ్చులూడిపోయాయి. ఈ ప్రమాదంలో ఇళ్లల్లో ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి సచివాలయం సిబ్బంది, పోలీసులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కూలిన ఇళ్లను పరిశీలించారు. ఈ రెండిళ్లు పూర్తిగా పాడయ్యాయని, ఏక్షణంలో అయినా కూలిపోయే ప్రమాదం ఉన్నదని, ఇళ్లను వెంటనే ఖాళీ చేయాలని బాధితులకు సూచించారు. ప్రభుత్వపరంగా బాధితులకు నష్టపరిహారం అందించేందుకు తన వంతు కృషి చేస్తామని వార్డు కార్పొరేటర్ బాధితులకు చెప్పారు.

తుఫాన్ హెచ్చరిక కేంద్రాన్ని సందర్శించిన ఐఎండీ డీజీ


మృత్యుంజయ మహాపాత్రోను సత్కరిస్తున్న భారతి సాబ్దే, ఏఎండీ సిబ్బంది

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చినవాల్తేర్‌లోని తుఫాన్ హెచ్చరిక కేంద్రాన్ని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్రో శుక్రవారం సందర్శించారు. ఏయూలో సైన్స్ కాంక్లేవ్‌లో పాల్గొన్న అనంతరం ఆయన తుఫాన్ హెచ్చరిక కేంద్రానికి వెళ్లి అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహాపాత్రోను కేంద్రం డైరెక్టర్ భారతి సాబ్దే, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

దోమల నివారణపై వీధి నాటిక


వీధి నాటిక ప్రదర్శిస్తున్న భద్రం ఫౌండేషన్ కళాకారులు

మల్కాపురం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దోమల నివారణ, డెంగ్యూ, మలేరియా జ్వరాలపై అవగాహన కల్పిస్తూ భద్రం ఫౌండేషన్ కళాకారులు శుక్రవారం శ్రీహరిపురం,లేబర్ జంక్షన్, ఉపరకాలనీలో వీధి నాటిక ప్రదర్శించారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నాటిక ప్రదర్శించా మని ఫౌండేషన్ ప్రతినిధి డేవిడ్‌రాజు తెలిపారు.ఓ కళాకారుడు దోమ ఆకారంలో మాస్క్ వేసుకొని..వీధిల్లో తిరుగుతూ దోమల వ్యాప్తి, విషజ్వరాల ప్రభావం ఏవిధంగా ఉంటుందో చూపించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో నరేశ్‌కుమార్, బయాలజిస్టులు సాంబమూర్తి, ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కళాకారులు భవానీ రాజు, వైశాలి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

94వ వార్డులో సామూహిక కుంకుమ పూజలు

వేపగుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 94వ వార్డు నాయుడు తోట వెంకటసాయినగర్‌లో వీఎస్ఎన్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఓంకారం, శివలింగం, స్వస్తిక్ రూపంలో దీపాలంకరణ నిర్వహించారు. అనంతరం మహిళలు వాటికి ఇరువైపులా కూర్చుని సామూహిక కుంకుమ పూజలు చేశారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

ఎండాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ తెరిచి మహిళకు చెందిన ఫొటోలను మార్ఫింగ్ చేసి, వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పెడతానని బెదిరిస్తున్న వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం..నగరానికి చెందిన మహిళకు గుర్తు తెలియని ఇన్‌స్టాగ్రామ్ ఐడీ నుంచి ఆమె ఫొటోలను మార్ఫింగ్ చేసి పెడుతున్నాడు. మార్ఫింగ్ చేసిన ఫొటోలను చూపి బెదిరిస్తూ న్యూడ్ కాల్స్ చేయమని ఒత్తిడి చేస్తూ మానసికంగా హింసకు గురిచేస్తున్నాడు. ఆమె ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు సాంకేతికతను వినియోగించి నంద్యాల జిల్లాకు చెందిన వెలపు గురునాథ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నేడు అనంత పద్మనాభుని జయంత్యుత్సవం



పద్మనాభం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభుని జయంత్యుత్సవం శనివారం జరగనుంది. ఈమేరకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే మెట్ల మార్గంలో తుప్పలు, డొంకలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఘాట్ రోడ్డు ఉన్నప్పటికీ భక్తులు మెట్ల మార్గం ద్వారా గిరిని అధిరోహిస్తారు. ఉత్సవం రోజున ఉదయం ఉభయదేవేరులతో కూడిన అనంతుని ఉత్సవ విగ్రహాలను మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ గిరిపైకి తోడ్కొని వెళతారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై విగ్రహాలను నిలుపుతారు. అనంతరం మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకిస్తారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పిస్తారు. ఉత్సవంలో భాగంగా అనంతపద్మనాభుని వ్రతం చేసుకొనే భక్తుల కోసం కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ ఆవరణలో సామూహిక వ్రతాల నిర్వహణకు కూడా దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.

సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం



రాడిసన్ బ్లూ హోటల్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ మీడియేషన్ సదస్సుకు హాజరయ్యేందుకు శుక్రవారం ఉదయం హెలికాప్టర్‌లో నగరానికి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు రుషికొండ హెలిప్యాడ్ వద్ద కూటమి ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయకుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ సాదర స్వాగతం పలికారు.

- విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి









ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నుంచి అవార్డు అందుకుంటున్న జి.కుమారస్వామి, జీఎం.సుజాత, ఎం.మోహనరావు, ఎం.రాధ (ఎడమ వైపు నుంచి)



అవార్డు అందుకుంటున్న ఎస్ ప్రశాంతకుమారి, జి.అరుణ్‌కుమార్, దుర్గాప్రసాదరావు, వల్లీకుమారి (ఎడమ నుంచి)

విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాలులో శుక్రవారం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశాఖకు చెందిన జి.కుమారస్వామి(జడ్పీహెచ్‌ఎస్, అక్కిరెడ్డిపాలెం), జీఎం సుజాత(జడ్పీహెచ్‌ఎస్, యారాడ), ఎం.మోహనరావు(ఎంపీపీఎస్, లక్ష్మీనగర్), ఎం.రాధ(విశాఖ జీజేసీ), ఎం.ప్రశాంతకుమారి(జీబీసీఈ, విశాఖ), డాక్టర్ జి.అరుణ్‌కుమార్(డాక్టర్ వీఎస్ కృష్ణా కాలేజీ), ప్రొఫెసర్ దుర్గాప్రసాదరావు(ఏయూ), ప్రొఫెసర్ వి.వల్లీకుమారి(ఏయూ)లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు.

పసందైన వంటకాల వేడుక

» ఫుడ్ ఫెస్టివల్‌కు విశేష ఆదరణ



ఫుడ్ ఫెస్టివల్‌లోని వంటకాలను రుచి చూస్తున్న ఎంపీ శ్రీభరత్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, తదితరులు

బీచ్ రోడ్డులోని ఎంజీఎం పార్కు వద్ద శుక్రవారం సాయంత్రం ప్రారంభించిన ఫుడ్ ఫెస్టివల్‌కు విశేష ఆదరణ లభించింది. అధిక సంఖ్యలో జనం ఇక్కడకు వచ్చి పలు వంటకాలను రుచి చూసి ఆనందం వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించాయి.

- విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి



వంటకాలను ఆరగిస్తున్న వినియోగదారులు



స్టాల్ వద్ద వేచి ఉన్న జనం

విద్యార్థులకు మార్గదర్శి ఉపాధ్యాయుడు

» కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించాలి

» జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఉన్నారు.

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను సన్మార్గంలో నడిపించే మార్గదర్శులు ఉపాధ్యాయులని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఏయూ అంబేడ్కర్ అసెంబ్లీ హాలులో శుక్రవారం జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. ఉపాధ్యాయ బదిలీల్లో పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ జోక్యాన్ని తగ్గించారన్నారు. మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేశ్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని, డీఎస్సీ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఇస్తున్నారన్నారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని కోరారు. కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు పొందిన టీచర్లను ఆదర్శంగా తీసుకుని మిగిలిన ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, డీఈవో నిమ్మక ప్రేమ్‌కుమార్, సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ చంద్రశేఖరరావు, డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు, ఎంఈవోలు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 90 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి, విప్, కలెక్టర్, తదితరులు సన్మానించి ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు.

డాక్టర్ శాంతారావుకు జీవన సాఫల్య పురస్కారం



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శాంతారావు

మహారాణిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ జి.శాంతారావుకు భారత శస్త్రచికిత్స వైద్యుల సంఘం (అసోసియేషన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా) జీవన సాఫల్య పురస్కారం (లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు) ప్రదానం చేసింది. శుక్రవారం గుంటూరులో జరిగిన స్టేట్ చాప్టర్ కాన్ఫరెన్స్‌లో డాక్టర్ శాంతారావుకు జీఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ లక్ష్మణ ప్రసాద్‌లు ఈ పురస్కారాన్ని అందించారు. డాక్టర్ జి.శాంతారామ్ కేజీహెచ్‌లో శస్త్రచికిత్స నిపుణుడిగా, సూపరింటెండెంట్‌గా, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా గతంలో పనిచేశారు. అక్కడ నుంచి రాష్ట్ర వైద్య విద్య సంచాలకునిగా అనేక సేవలందించారు. ఈ సేవలకు గుర్తింపుగా ఆయనకు పురస్కారాన్ని ప్రదానం చేశారు.

నేటి నుంచి బ్రహ్మపూర్-విజయనగరం రైళ్లు రద్దు

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి-సింహాచలం స్టేషన్ల మధ్య పనులు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 6, 8, 10, 12తేదీల్లో విశాఖ-బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్ (18526), ఈ నెల 7, 9, 11, 13 తేదీల్లో బ్రహ్మపూర్-విశాఖ ఎక్స్‌ప్రెస్ (18525) రైళ్లను రద్దు చేశామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. అలాగే విశాఖ-విజయనగరం పాసింజర్‌ను (67287) ఈ నెల 7, 9, 11, 13 తేదీల్లో రద్దు చేశామన్నారు. పలాస-విశాఖ పాసింజర్ రైలు (67290) ఈ నెల 7, 9, 11, 13 తేదీల్లో పలాస నుంచి విజయనగరం వరకు మాత్రమే నడుస్తుందని పేర్కొన్నారు.

అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్‌లకు భోద్వాల్ మజ్రి వద్ద తాత్కాలిక హాల్ట్

ఢిల్లీ డివిజన్‌లోని భద్వాల్ మజ్రి వద్ద 78వ వార్షిక ఇంటర్నేషనల్ నిరంకారి సంత్ సమాగం జరగనున్న నేపథ్యంలో విశాఖ-అమృత్‌సర్ మధ్య రాకపోకలు సాగిస్తున్న 20808, 20807 నంబర్లు గల రైళ్లకు అక్టోబరు 19 నుంచి నవంబరు 7 వరకు భద్వాల్ మజ్రి స్టేషన్ వద్ద రెండు నిమిషాల హాల్ట్ సౌకర్యం కల్పిస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.


యువ న్యాయవాదులకు పట్టాభిషేకం

» ఉత్సాహంగా దామోదరం సంజీవయ్య లా వర్సిటీ స్నాతకోత్సవం

» ఐదు బ్యాచ్‌లకు ఒకేసారి నిర్వహణ

» అతిథులుగా హాజరైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

» 555 మంది విద్యార్థులకు పట్టాలు, 154 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. చిత్రంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్.నరసింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు ఉన్నారు.

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విశాఖలోని నోవాటెల్‌లో నిర్వహించిన ఈ వేడుకకు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు క్రమశిక్షణ, హార్డ్‌వర్క్‌తో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు అవకాశముందన్నారు. న్యాయవాదిగానే కాకుండా టీచింగ్, జ్యుడిషియల్ ఆఫీసర్ వంటి అనేక అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. సుప్రీంకోర్టు జడ్జి కావాలంటే కలగా భావించేవాడినని, అయితే. తాను జ్యుడిషియల్ సర్వీసెస్ రాయడం ద్వారా ఈ స్థాయికి చేరుకున్నట్టు తెలిపారు. న్యాయవాద వృత్తిలో వేగం కంటే క్వాలిటీ ముఖ్యమన్నారు. రోజువారీ వృత్తిలో అనేక కొత్త సవాళ్లు ఎదురవుతుంటాయని, వాటిని ఎదుర్కొనే సహనం కావాలని సూచించారు. స్నాతకోత్సవ సభకు అధ్యక్షత వహించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ విద్యార్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 154 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పి.శ్రీనర్సింహ, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశ్, రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో భాగంగా లా వర్సిటీ 8, 9, 10, 11, 12 బ్యాచ్‌లకు చెందిన 555 మంది విద్యార్థులకు పట్టాలను, మరో 154 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేశారు. వీరిలో బీఏ ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన 397 మందికి, ఎల్ఎల్ఎం పూర్తి చేసిన 153 మందికి, పీహెచ్‌డీ పూర్తి చేసిన నలుగురు, ఎల్ఎల్‌డీ పూర్తి చేసిన ఇద్దరికి పట్టాలను అందించారు.

తల్లిదండ్రుల్లో అసంతృప్తి

పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఐదు బ్యాచ్‌లకు ఒకేసారి నిర్వహించడం పట్ల పలువురు తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కనీసం పట్టా తీసుకునేందుకు విద్యార్థులకు అవకాశం లేకుండా పోయిందని, గోల్డ్ మెడల్స్ తీసుకున్న వారికి ముఖ్య అతిథులతో ఫొటో దిగే అవకాశం ఇవ్వలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాచ్ విద్యార్థులకు క్యాంపస్ ఆవరణలోనే ఏటా చేస్తే బాగుంటుందని పలువురు పేర్కొన్నారు.

మంచి న్యాయవాదిగా గుర్తింపు తెచ్చుకుంటా..

- బి సౌమ్య, గోల్డ్ మెడలిస్ట్



మంచి న్యాయవాదిగా గుర్తింపు తెచ్చుకోవా లన్నదే నా లక్ష్యం. న్యాయవాద వృత్తిలో ఎక్కువ మందికి సహాయం చేసేందుకు అవకాశం ఉంటుంది. అందుకే ఈ వృత్తిని ఎన్నుకున్నా. క్రిమినల్ అండ్ సెక్యూరిటీ లా సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గోల్డ్ మెడల్ లభించింది.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి కావడమే లక్ష్యం

- కె.నితిన్, గోల్డ్ మెడలిస్ట్



మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకోవడంతో పాటు సుప్రీం కోర్టు జడ్జి కావాలన్న లక్ష్యంతో ఇటు వైపు వచ్చాను. అందుకు అనుగుణంగానే ప్రణాళికతో చదువు పూర్తి చేశాను. ఐపీసీ, లేబర్ లా, క్రిమినాలజీ, విక్టిమాలజీ అండ్ పీనాలజీ సబ్జెక్టుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గోల్డ్ మెడల్ వచ్చింది. చిన్నప్పటి నుంచి న్యాయవాద వృత్తి పట్ల ఆసక్తి ఉంది.

ఎక్కువ గోల్డ్ మెడల్స్ సాధించా..

- కె.లోకేశ్, గోల్డ్ మెడలిస్ట్



జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పూర్తి చేశాను. అన్ని సబ్జెక్టులు, ఓవరాల్ పెర్‌ఫార్మెన్స్‌లో 35కు పైగా గోల్డ్ మెడల్స్ సాధించడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం తిరుపతిలో ప్రాక్టీస్ చేస్తున్నా. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావాలన్నది నా కల. ప్రస్తుతం ప్రాక్టీస్ కూడా అంకితభావంతో చేస్తున్నా. నాన్న నగేష్ అడ్వకేట్‌గా చేస్తున్నారు. ఆయన ప్రోత్సాహం, స్ఫూర్తితోనే ఈ రంగంలోకి వచ్చాను.

ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే ధ్యేయం

- ఎల్.రాణి వినోలియా, గోల్డ్ మెడలిస్ట్



రెండేళ్ల కిందట ఎల్ఎల్‌బీ పూర్తి చేశాను. ఇప్పుడు పట్టా అందుకుంటున్నా. ఫ్యామిలీ లా సబ్జెక్టులో గోల్డ్ మెడల్ లభించడం ఆనందంగా ఉంది. ఈ రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవా లన్నది నా లక్ష్యం. ప్రస్తుతం హైకోర్టులో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాను. రెండేళ్ల కిందట ఈ ఉద్యోగం వచ్చింది. మంచి గుర్తింపు తెచ్చుకుని ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ప్రయత్నిస్తాను.

సూపర్ బజార్ ఎండీగా శ్రీరామమూర్తి



శ్రీరామమూర్తి

విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) మేనేజింగ్ డైరెక్టర్‌గా పి.శ్రీరామమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పార్వతీపురం జిల్లా సహకారశాఖ అధికారిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. రెండు నెలల క్రితమే బదిలీ ఉత్తర్వులు వచ్చినప్పటికి సాంకేతిక పరమైన కారణాలతో సూపర్ బజార్ ఎండీ బాధ్యతల స్వీకరణలో జాప్యం జరిగింది. ఇక్కడ ఎండీగా పనిచేసిన శ్రీనివాసరాజును ప్రభుత్వం బదిలీ చేయడంతో ఇన్‌చార్జి ఎండీగా జిల్లా సహకార శాఖ అధికారి టి. ప్రవీణ వ్యవహరించారు. ఇప్పుడు శ్రీరామమూర్తి ఎండీగా బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



కోన అప్పారావు (ఫైల్ ఫొటో)

అక్కిరెడ్డిపాలెం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ అన్న క్యాంటీన్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతి చెందాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుంగ్లాంకు చెందిన కోన అప్పారావు(70) భెల్ హెచ్‌పీవీపీలో కార్మికునిగా పదవీ విరమణ చేసి ప్రస్తుతం గాజువాకలోని ఒక ప్రైవేటు షోరూంలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై విధులకు వెళుతుండగా ఆటోనగర్‌లోని అన్న క్యాంటీన్ రహదారిలో ట్రాలర్ బలంగా ఢీకొంది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందారు. ఆయన భార్య గత ఏడాది మృతి చెందారు. వీరికి ముగ్గురు కుమారులు వున్నారు. అప్పారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించిన గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్ గ్రీన్‌పార్కులో నేషనల్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన



నేషనల్ ఎక్స్‌పోలో వస్త్ర ప్రదర్శన

మహారాణిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దసరా, వివాహాది వేడుకల కోసం నేషనల్ ఎక్స్‌పో భారీ వస్త్రప్రదర్శన ప్రారంభించింది. శుక్రవారం హోటల్ గ్రీన్ పార్కులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పలు రకాల సాంప్రదాయ, ఆధునిక ఫ్యాషన్లు కలబోసిన విభిన్న వస్త్రాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్ సందర్శన ఈ నెల 8 వరకు ఉంటుందని తెలిపారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, TANNA CHINNAMA NAIDU (Old Name) S/o. Tanna Satyanarayana, R/o : 29-33-6, Gollapalem, Old Jail Road, Visakhapatnam. Change my name from TANNA CHINNAMA NAIDU (Old Name) to TANNA CHINNAM NAIDU (New Name) hence forth I am being Called as TANNA CHINNAM NAIDU (New Name)for all purposes. AJV_241945

FLAT FOR SALE

» New 2 BHK Flat for Sale, at Murali Nagar, Visakhapatnam. Under Construction. Lift and Car Parking. Contact: 98663 21992 AJV_241532

FLAT FOR SALE

» 3BHK, 6yrs Old 1350sft E/F, Fully wood work, 100ft Road, Sujathanagar, 54L (Negotiable) Cont:79972 74447, 86391 68165 AJV_241540

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176, 9966165093

